ఈనాడు
శ్రీ పోట్టి శ్రీరాములు నెల్లూరు

3నుంచి జొన్నవాడలో శరన్నవరాత్రి ఉత్సవాలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఈవో తదితరులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో అక్టోబరు మూడు నుంచి ప్రారంభంకానున్న శరన్నవరాత్రి ఉత్సవాల గోడ పత్రికలను ఆదివారం ఈవో ఎ.వెంకట శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అక్టోబరు 3న కలశస్థాపన, 4న త్రిపురాంబిక అలంకారం, 5న రక్తబీజవధ అలంకారం, 6న మధుకైటభవధ అలంకారం, 7న రాజరాజేశ్వరి అలంకారం, 8న భండాసురవధ అలంకారం, 9న సరస్వతిదేవి, 10న దుర్గాష్టమి రోజు దుర్గగా, 11న మహిషాసురమర్దనిగా, 12న విజయదశమినాడు అశ్వ వాహనంపై అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

గుండెను కాపాడుకుందాం

ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా పలు వైద్యశాలల ఆధ్వర్యంలో గుండె వ్యాధులు, వాటిని నివారించుకోవడానికి ఆదివారం అవగాహన కార్యక్రమాలు జరిగాయి. నగరంలోని గాంధీబొమ్మ కూడలి నుంచి కిమ్స్ హాస్పిటల్ వరకు గుండె వ్యాధులపై అవగాహన కల్పిస్తూ 3కె వాక్‌ను నిర్వహించారు. ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. వైద్యులు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(వైద్య విభాగం)

భక్తిపారవశ్యం

కసుమూరు, ఏఎస్‌పేటలో గంధోత్సవం

కసుమూరు దర్గాలో భక్తులు

వెంకటాచలం మండలం కసుమూరులోని హజరత్ సయ్యద్ కరీముల్లాషా ఖాద్రి ఉరఫ్ కలేషా పీర్ మస్తాన్‌వలీ 247వ గంధ మహోత్సవం ఆదివారం వేడుకగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలు తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు, యాత్రికులు తరలి వచ్చారు. ఆదివారం రాత్రి చందన్ మహల్ నుంచి గంధం గ్రామోత్సవం ప్రారంభమైంది. ● ఏఎస్‌పేట దర్గా ఖాజానాయబ్ రసూల్ స్వాముల 251వ గంధ మహోత్సవం ఆదివారం ప్రారభమైంది. భక్తులు దర్గాలోకి ప్రవేశించి సమాధులపై పూలు ఉంచి ప్రార్థనలు చేస్తున్నారు. ప్రధానమైన గంధ మహోత్సవం ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల నుంచి ప్రారంభమైంది.

– న్యూస్‌టుడే, వెంకటాచలం, అనుమసముద్రంపేట

ఏఎస్‌పేట దర్గా వద్ద..

చిన్నారి ఆరోగ్యానికి అభయం

చిన్నపిల్లల విభాగంలో అత్యాధునిక పరికరాలు

● నెల్లూరు నగరం వెంకటేశ్వరపురానికి చెందిన ఓ యువతి ఎనిమిది నెలలకే ప్రసవించింది. బిడ్డ బరువు 1.2 కిలోలు ఉండగా... ఇంక్యుబేటర్ బాక్స్‌లో పెట్టాలని వైద్యులు సూచించారు. ఆసుపత్రిలో బాక్సులో పెట్టాలంటే రోజుకు రూ.5వేలు ఖర్చవుతుందని చెప్పారు. బిడ్డతో బయటకు వచ్చేసరికి వారికి అయిన ఖర్చు రూ.1.50 లక్షలు. వారిది పేద కుటుంబం కావడంతో అప్పుజేసి బిల్లు చెల్లించారు.

● జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చిన్నపిల్లల కోసం అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన చికిత్స అందిస్తున్నారు. ఎన్ఎన్‌సీయూ -1, 2 పేరుతో రెండు కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 40 బాక్సులు అందుబాటులో ఉన్నాయి. చిన్నపిల్లలకు సంబంధించిన వైద్య బృందం అందుబాటులో ఉంది.

న్యూస్‌టుడే, నెల్లూరు(జీజీహెచ్)

పురిటిబిడ్డలకు ఇంక్యుబేటర్ బాక్సులు

దూరంగా పట్టణ, నగర ప్రజలు

జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చిన్న పిల్లల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో లేని వసతులు ఉన్నాయి. వీటిని ఉపయోగించుకోకుండా ప్రైవేటు వైద్యశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. చిన్నపిల్లల వైద్యానికి ప్రత్యేక కేంద్రం ఉంది. గతంలో ఆసుపత్రి ఆవరణంలోనే ఎస్ఎన్‌సీయూ పేరుతో 20 బాక్సులతో కూడిన కేంద్రం ఉంది. ఇటీవల ఎస్ఎన్‌సీయూ-1, 2 పేరుతో పురిటిబిడ్డల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.లక్షల్లో అయ్యే ఖర్చు ఇక్కడ పూర్తిగా ఉచితం. బిడ్డకు ఎలాంటి ఇబ్బందులున్నా.. చికిత్స అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉన్నారు. నెలలు తక్కువగా పుట్టినా, బిడ్డకు కామెర్లు ఉన్నా, రక్తమార్పిడి చేయాలన్నా, శ్వాసకోశ ఇబ్బందులు ఉన్నా వసతులు ఉన్నాయి. ప్రతిరోజూ 10 నుంచి 20 వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. అవసరమైన చిన్నారులనే బాక్సుల్లో ఉంచుతారు. ఇతర ఆసుపత్రుల నుంచి ఇక్కడకు తీసుకువస్తున్నారు. ఆసుపత్రిలోని కేర్-3 కోసం వైద్యులు ప్రభుత్వానికి నివేదించారు. ఇది మంజూరైతే వెంటిలేటరుతో కూడిన బాక్సులు అందుబాటులోకి వస్తాయి.

మరిన్ని వసతుల కల్పనకు కృషి

– డాక్టర్ బి.సిద్ధానాయక్, సూపరింటెండెంట్

చిన్నపిల్లలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం. సద్వినియోగం చేసుకోవాలి. కేర్-3 వస్తే మరిన్ని వసతులు సమకూరుతాయి. ఇక్కడ వసతులు ఉండడంతోనే కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి పిల్లలను తీసుకొస్తున్నారు.

ఇదేం మాయో!

● కోటాకు మించి తరలింపు
● సాధారణ పౌరులకు అందని ఇసుక

ఈనెల 21 నుంచి ఇసుక సరఫరా ప్రారంభమైన తరువాత ప్రజలు నేరుగా లేదా సచివాలయాల నుంచి ఇసుక పొందేందుకు గనుల శాఖ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. పోర్టల్ యాప్‌ని తెరవగానే ఎర్రర్ వస్తూ 404 పేజీ కనిపించడం లేదనే దృశ్యం ప్రత్యక్షం కావడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.

టిప్పర్‌కు ఇసుక నింపుతున్న యంత్రం

ఒక్క నమోదు లేదు

ఇసుక కోసం సచివాలయాల నుంచి నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. సచివాలయ సిబ్బంది తమ పోర్టల్ నుంచి గనుల శాఖ పోర్టల్‌కి వెళ్లిన తరువాత ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేస్తే ఇసుక పొందేందుకు వీలవుతుంది. ఓటీపీ వచ్చిన తరువాత దాన్ని నమోదు చేయాలంటే అంతరాయం ఏర్పడుతోంది. సంగంలోని సచివాలయంలో ఇప్పటి వరకు ఒక్క నమోదు జరగలేదు.

సంగంలో ఇసుక నిల్వలు ఇలా..

శనివారం నాటికి పెన్నానది నుంచి ఇసుక తరలించిన ట్రాక్టర్ల సంఖ్య
6,430

నిల్వ కేంద్రంలో చేరిన ఇసుక
25,720 టన్నులు



గనుల శాఖ పోర్టల్ ఇలా

ఇసుక తరలింపు ఇలా..

ఈ నెల 21 నుంచి 28 వరకు తరలించిన టిప్పర్ల సంఖ్య **322**

ట్రాక్టర్ల సంఖ్య **35**

తరలించిన ఇసుక **5,981** టన్నులు

న్యూస్‌టుడే, సంగం, చేజర్ల

వైకాపా ప్రభుత్వంలో ఇసుక అందుబాటులో లేక ప్రజలు, నిర్మాణదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం జిల్లాలో సంగం, నూరా యపాళెం, పొతిరెడ్డిపాళెం వద్ద పెన్నానదిలో పూడిక తొలగింపు ద్వారా లభించే ఇసుక సరఫరాకు చర్యలు చేపట్టింది. ఇందుకు అనుగుణంగా ఈనెల 21 నుంచి నిల్వ కేంద్రాల నుంచి సరఫరా ప్రారంభమైంది. సాధారణ పౌరులు స్థానిక అవసరాల కోసం నిల్వ కేంద్రాల నుంచి ఇసుక పొంద లేకపోతున్నారు. ఇందుకు సంగంలోని నిల్వ కేంద్రంలో వారం రోజులుగా జరిగిన తరలింపు సాక్ష్యంగా నిలిచింది.

దూరప్రాంతాలవే ఎక్కువ

సంగంలోని నిల్వ కేంద్రం ద్వారా 21 నుంచి 28వ తేదీ వరకు ఇసుక తరలించిన వాహనాల సంఖ్యను పరిశీలిస్తే భారీ వాహనాలు 322 ఉన్నాయి. ట్రాక్టర్ల సంఖ్య కేవలం 35. ట్రాక్టర్లు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందినవి కావడం గమనార్హం.స్థానికంగా ఇసుకను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు వీలు కాకున్నా వివిధ ప్రాంతాలకు వందల సంఖ్యలో భారీ వాహనాల ద్వారా తరలింపునకు కారణం.. గనుల శాఖ మాయాజాలమేనని ఆరోపణలు వస్తున్నాయి. ఆ శాఖ సిబ్బంది, కొందరు వాహనాల యజమానులతో అవగాహన మేరకు తమ పోర్టల్‌లో ఇసుక కేటాయింపు చేస్తూ వారికే లభించేలా చర్యలు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి..: సోమ్లానాయక్, తహసీల్దారు

సమస్యపై గనుల శాఖ అధికారులను చరవాణి ద్వారా వివరణకు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు. మండల తహసీల్దారు సోమ్లానాయక్‌ను వివరణ కోరగా.. గనుల శాఖ నుంచి లభించే బిల్లుల ఆధారంగా తమ సిబ్బంది ఇసుకను తరలిస్తున్నాం. నిల్వ కేంద్రంలోకి చేరే ఇసుక, ఇక్కడి నుంచి తరలించే ఇసుక లెక్కలు పరిశీలిస్తున్నాం. కోటాకు మించి ఇసుక తరలడాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం.

దాదాపు రెండు వేల టన్నుల ఇసుక సంగం నుంచి అధికంగా తరలించడం విచిత్రంగా ఉంది. సంగం కేంద్రం నుంచి రోజుకి 500 టన్నులే విక్రయించేందుకు అనుమతి

రెండువేల టన్నులు అధికం ఎలా?

చినట్లు గనుల శాఖ అధికారులు గతంలో తెలిపారు. ఈమేరకు ఈనెల 21 నుంచి 28 వరకు 5,981 టన్నులు తరలించారు.

పోలీసుల పల్లెనిద్ర

నేరాల నియంత్రణకు చర్యలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా..? ఎంత మంది రౌడీలు ఉన్నారు..? వారిపై ఎన్ని కేసులు ఉన్నాయి..? పాత కక్షలు ఉన్నాయా..? గొడవలు ఏమైనా జరిగే అవకాశం ఉందా..? పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పోలీసులు గ్రామాల్లో అడిగే ప్రశ్నలు ఇవి. ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల ఈ కార్యక్రమం ప్రారంభమైంది.

గ్రామాల్లో నేరాల నియంత్రణకు రాష్ట్ర పోలీసు శాఖ నూతనంగా పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం తెరపైకి తెచ్చింది. పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో పోలీసులు గ్రామాన్ని ఎంపిక చేసుకోవాలి. ఎస్సైగానీ, సీఐగానీ పల్లె నిద్ర చేయాలి. అక్కడ పంచాయతీ భవనం లేక దేవాలయంలో పోలీసులు నిద్రపోవాల్సి ఉంది. స్థానికులతో సమావేశం కావాలి. గ్రామస్థులకు ఉన్న సమస్యలు, రౌడీల వివరాలు, కేసులు తదితరాలు అన్నీ సేకరించాలి. కేసులు నమోదైతే భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో తెలపాలి. చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు? తదితరాలపై అవగాహన కల్పించాల్సి ఉంది. సమావేశాలు నిర్వహిస్తే పోలీసులతో సత్సంబంధాలు ఉంటాయనేది అధికారుల భావన.

వేదాయపాలెం పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసుల వార్డు విజిట్ కార్యక్రమం

నెల్లూరు నగరంలో..

నగరంలో వార్డు విజిట్, వార్డు నిద్ర పేరుతో కార్యక్రమం జరుగుతోంది. నెల్లూరులోని ఆరు పోలీసుస్టేషన్ల పరిధిలోని వార్డుల్లో నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను ఎంపిక చేసుకుని అక్కడ కార్యక్రమం చేపట్టాల్సి ఉంది. సాయంత్రం, రాత్రుల్లో అక్కడ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి స్థానికులకు అవగాహన కల్పించాలి. రోడ్డు ప్రమాదాలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు తదితరాలు వివరించాలి. ప్రతి 15 రోజులకోసారి స్టేషన్ల వారీగా కార్యక్రమం నిర్వహించాలి.

రాళ్లగుట్టలో ఆక్రమణల పంట

రూ.8కోట్ల విలువైన భూమి కబ్జా

కావలి మందాటి చెరువు ఆనుకుని రాళ్లగుట్ట పోరంబోకు భూముల్లో ప్రస్తుతం నిర్మిస్తున్న అనుమతి లేని భవనం ఇది. పుర పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా, పట్టణ ప్రణాళిక విభాగం నుంచి అనుమతులు తప్పనిసరి. ఏమీ లేకుండానే నిర్మాణాలు సాగుతున్నాయి. ఆ ప్రాంతంలోనే నివసించే కావలి ఎమ్మెల్యే ఇంటికి రెండు వరుసలుగా రహదారి విస్తరిస్తుంటే, అదే మార్గంలో మరోవైపు ఆక్రమణలు సాగుతూనే ఉన్నాయి.

న్యూస్‌టుడే, కావలి

కావలి పట్టణంలోని ముసునూరు మందాటి చెరువు సాగు, తాగునీటి అవసరాలు తీర్చడంలో ఎంతో కీలకంగా ఉంది. ఆయకట్టు విస్తీర్ణం రిజిస్టర్డ్ గణంకాలతో సరిపోల్చుకుంటే స్వల్పం. ఆయకట్టు భూముల్లో చాలా వరకు వ్యవసాయేతర అవసరాలకు బదలాయించారు. ప్రస్తుతం 20 ఎకరాలు ఆయకట్టు ఉంది. చెరువులో సమృద్ధిగా నీరుంటే కావలి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో బోర్లు, బావుల ద్వారా నీటి అవసరాలు తీర్చుకునే వారు.

ఇతరుల కింద 4 ఎకరాలు..

చెరువు పరిసరాల్లో నిత్యం ఏదో ఒక ప్రదేశంలో ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. చెరువు చుట్టూ రాళ్లగుట్ట పోరంబోకు భూములు దాదాపు అయిదు ఎకరాల వరకు ఉన్నాయి. ఇందులో నాలుగు ఎకరాల వరకు ఆక్రమణలకు గురయ్యాయి. ఎకరా రెండు కోట్ల రూపాయల వరకు ఉంది. ఆక్రమిత భూమి విలువ రూ.8కోట్ల వరకు ఉంటుంది. చెరువు చుట్టూ ఆక్రమణలు పెరిగిపోతున్నా.. పాత నిర్మాణాలను తామేమి చేయలేమని, ఇకపై కబ్జా జరక్కుండా చూస్తామంటూ అధికారులు చెప్పడం తప్ప.. చర్యలు తీసుకోవడం లేదు. చెరువుకు నీరు వచ్చే కాలువ.. అలుగు నుంచి నీరు వెళ్లే కాలువలు ఆక్రమణల పాలయ్యాయి.

కొన్నే తొలగింపు

గత వైకాపా పాలనలో చెరువు పరిసరాల్లో ఆక్రమణలు పెరిగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తొలగింపునకు శ్రీకారం చుట్టారు. ఎంచుకున్న కొన్నింటినే తొలగించి సరిపెట్టుకున్నారు. మళ్లీ ఆక్రమణదారులు కార్యకలాపాలు ప్రారంభించారు. మందాటి చెరువుతోపాటు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి కాంక్రీట్ కట్టడాలు లేకుండా హరిత వనం చేస్తామంటూ కావలి పురపాలక సంఘం రెండు దశాబ్దాల క్రితమే జాతీయ పర్యావరణ సంస్థకు ప్రమాణపత్రాన్ని సమర్పించింది. ఆ ప్రాంతంలో చూస్తే అంతా భవన నిర్మాణాలే. అధికారులు స్పందించి అడ్డుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

లోకాయుక్త దృష్టికి తీసుకెళ్లాం

– ఇంటూరి రమణయ్య, ముసునూరు, కావలి

చెరువు ఆక్రమణల విషయాన్ని లోకాయుక్తకు తీసుకెళ్లాం. స్థానిక రెవెన్యూ అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చారని తెలిసింది. మళ్లీ న్యాయపోరాటం చేస్తున్నాం. ఆక్రమణలతో తటాకంలోకి నీరొచ్చే మార్గాలన్నీ మూసుకుపోతున్నాయి. చెరువులో నీటిని ల్వలు తగ్గి సమీప ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి.

మా దృష్టికి వచ్చింది

– జి.శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి పురపాలక సంఘం

మందాటి చెరువు చుట్టుపక్కల ఆక్రమణల విషయం మా దృష్టికి వచ్చింది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

అడిగేవారు లేరని అడ్డగోలు తవ్వకాలు

అనుమతుల్లేకుండా భారీగా మట్టి తరలింపు

వైకాపా హయాంలో మట్టి, ఇసుక దోపిడీతో ప్రకృతి విధ్వంసానికి పాల్పడిన వారు.. కూటమి ప్రభుత్వంలోనూ దందా కొనసాగిస్తున్నారు. అనుమతుల్లేకుండా మట్టి తవ్వి రూ.కోట్లు గడిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా యంత్రాలతో భారీగా తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నా అధికార యంత్రాంగం కిమ్మనడం లేదు.

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

కందుకూరు మండలంలోని ఓగూరు, పలుకూరు రెవెన్యూ గ్రామాలతోపాటు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామ పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన మట్టి నేలలున్నాయి. దీంతో భారీ యంత్రాలతో గ్రావెల్ తవ్వి తరలిస్తున్నారు. శానంపూడి గ్రామ పరిధిలో ఉలవపాడు వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూములున్నాయి. అందులో ఎటువంటి అనుమతులు లేకుండా ఓ గుత్తేదారు ఏకంగా యంత్రాలు ఏర్పాటుచేసి రూ.కోట్ల విలువైన మట్టి తరలించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంగా దేవాదాయశాఖ అధికారులు ఇద్దరిని ఇటీవల సస్పెండ్ చేశారు.

కందుకూరు మండలం ఓగూరు రెవెన్యూ పరిధిలో తవ్వకాలు

పంట పొలాల మధ్య..

తాజాగా ఓగూరు రెవెన్యూ పరిధిలో ఇంజినీరింగ్ కళాశాల వెనుక వైపు సుమారు పది ఎకరాల్లో భారీగా తవ్వకాలు చేస్తున్నారు. పంట పొలాల మధ్య సుమారు 30 అడుగుల లోతులో భారీ గుంతలు తవ్వుతుండటంతో భూగర్భ జలాలు అడుగంటిపోతాయని చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు. సమీప ప్రాంతాల్లోని పండ్ల తోటలోని నీరు భారీ గుంతలకు చేరి ఎండిపోతాయని వాపోతున్నారు. కొందరు అన్నదాతలు అభ్యంతరం చెప్పినట్లు తెలిసింది. ప్రతి రోజూ పదుల సంఖ్యలో టిప్పర్లు తిరుగుతున్నాయి. ఇక్కడి తవ్విన మట్టిని జాతీయ రహదారి పనులకు, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది.

అధికారుల మధ్య సమన్వయ లేమీ

జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కందుకూరు నెల్లూరు జిల్లాలో కలిసిన సంగతి తెలిసిందే. కందుకూరు ప్రాంతంలో మట్టి తవ్వకాలకు అనుమతులు నెల్లూరు మైనింగ్‌శాఖ ఇవ్వాలి. వాటిపై విజిలెన్స్ ప్రకాశం జిల్లా అధికారులు చేయాల్సి ఉంది. దీంతో రెండు జిల్లాల అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ కాలం వెళ్లదీయడం అక్రమార్కులకు కలిసొచ్చింది. అధికారులు స్పందింది పొలాల మధ్య మట్టి అక్రమ తవ్వకాలు ఆపాలని రైతులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

– టి.శ్రీపూజ, కందుకూరు సబ్‌కలెక్టర్

ప్రైవేటు భూముల్లో మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి. లేకుండా భారీగా తవ్వకాలు చేయడం చట్ట వ్యతిరేకం. ఓగూరు సమీపంలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకుంటాం.

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు పోస్టింగులు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గుంటూరు డివిజన్ జోన్-3 పరిధిలో 76 మంది ఇన్‌స్పెక్టర్లకు పోస్టింగులు ఇస్తూ ఆ శాఖ డైరెక్టర్ నిషాంత్‌కుమార్ శనివారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లు, ఈఎస్ టాస్క్ ఫోర్స్, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఐఎంఎల్ డిపోలకు 15 మంది ఇన్‌స్పెక్టర్లను కేటాయించారు. పి.రమేశ్‌బాబు- నెల్లూరు-1 స్టేషన్, ఎల్.లక్ష్మీప్రసన్న- నెల్లూరు-2 స్టేషన్, ఎస్.శ్రీనివాసులు-కావలి, బి.కిశోర్-కోవూరు, కేపీ కిశోర్- బుచ్చిరెడ్డిపాలెం, టి.లక్ష్మణ్‌స్వామి ఉదయగిరి, అబ్దుల్ జలీల్-కలిగిరి, జీవీ ప్రసాద్‌రెడ్డి-ఇందుకూరుపేట, ఆర్‌వీ రమణమ్మ-ఆత్మకూరు, వి.వెంకటేశ్వరరావు-పొదలకూరు, బి.వెంకటరావు- కందుకూరు, ఐతా శ్రీనుబాబు- ఈఎస్ టాస్క్‌ఫోర్స్, పి.అనిత, వైవీ వెంకటేశ్వర్లు- ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, జి.మల్లికార్జునరావు- ఐఎంఎల్ డిపో కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

చినుకు రాలింది.. అగ్నిశిఖాలు విరబూశాయి

వర్షపు జల్లులు కురిసి వాతావరణం చల్లగా మారడంతో చేజర్ల మండలంలోని పంట పొలాలు, అటవీ భూముల్లో అగ్నిశిఖ పుష్పాలు విరబూసి కనువిందు చేస్తున్నాయి. గ్లోరియాసా శాస్త్రీయనామం కలిగిన వీటిని స్థానికంగా నాగేటి గడ్డలు, అగ్నిపూలుగా పిలుస్తారు. ఇతర దేశాల్లో ఫైర్‌లిల్లీ, గ్లోరిలిల్లీగా పిలుస్తారు. నేరుగా తీసుకుంటే విషపూరితమైన.. ఈ మొక్క వేర్లు, కాండాన్ని ఔషధాలకు వినియోగిస్తారు. **- న్యూస్‌టుడే, చేజర్ల**

జీవజలం వృథా.. జనానికి వ్యధ

పట్టణంలోని శివాలయం నుంచి మార్కెట్ కూడలికి వెళ్లే గుండంకట్ట రోడ్డు వెంబడి రామతీర్థం తాగునీటి పైపులైన్ లీకై నీరు వృథాగా రోడ్డుపై పారుతోంది. నాలుగు రోజుల నుంచి ఈ పరిస్థితి ఉన్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు.

మున్సిపల్ ఏఈ జి.లోకేశ్ మాట్లాడుతూ పైపులైన్‌కు మరమ్మతులు చేస్తామన్నారు. **-న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

అన్నదాతకు అందుబాటులోకి వచ్చేదెప్పుడో?

గత ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణానికి నిధులు కేటాయించింది. గుత్తేదారు సకాలంలో భవన నిర్మించకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలుగా రూపకల్పన చేసింది. ఇప్పటికైనా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నదాతలు కోరారు. ఈ విషయమై పీఆర్ ఏఈ గోపీచంద్‌రెడ్డి మాట్లాడుతూ నిధులు కేటాయించిన వెంటనే పనులు పూర్తి చేయిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, వలేటివారిపాలెం, కందుకూరు**

కనుక్కోవాలంటే కష్టమే!

నెల్లూరు నగరంలోని ముత్యాలపాళెం రామలింగాపురం నెల్లూరు-3 తపాలా కార్యాలయం ఇది. గుర్తించేందుకు అవసరమైన బోర్డు సైతం లేదు. రామలింగాపురం అండర్ బ్రిడ్జికి అర కిలోమీటరు దూరంలో ఉన్న కార్యాలయాన్ని కనుక్కొని చేరుకోవడం కొత్తవారికి గగనమే అవుతోంది. సులభంగా చేరుకునేలా సూచికలు, కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నెల్లూరు(రంగనాయకులపేట)

'వైకాపా నాయకుల తీరు గర్హనీయం'

నెల్లూరు (బృందావనం) : మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష విమర్శించారు. ఆదివారం నగరంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో 'గోవు గోష వినుగోవిందా' అంటూ కల్తీ నెయ్యితో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా దేవాలయంలో గోవులకు పూజ చేశారు. కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సురేశ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సురేంద్రనాథ్‌రెడ్డి, అంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి, శ్రీనివాస్, రమేశ్, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నేపాల్ వాసి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొనడంతో నేపాల్ వాసి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. నేపాల్‌కు చెందిన దినేష్ భట్(27) రెండు నెలలుగా గొలగమూడిలోని ఎస్ఎస్ బిర్యానీ సెంటరులో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నారు. అప్పుడప్పుడు నెల్లూరుకు వచ్చి లీలామహల్ సెంటరులోని ఫాస్ట్‌ఫుడ్ సెంటరులో పనిచేసి వెళ్లేవారు. ఈ క్రమంలో శనివారం రాత్రి దినేష్ భట్ నెల్లూరులో పనిముగించుకుని అర్ధరాత్రి గొలగమూడికి బయల్దేరారు. కనుపర్తిపాడు క్రాస్‌రోడ్డు వద్ద చెన్నై వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న సౌత్ ట్రాఫిక్ ఎస్సై కిశోర్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు నేపాల్ నుంచి రావల్సి ఉంది.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుల అరెస్టు

కోవూరు: ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఆ మేరకు ఎస్సై రంగనాథ్‌గౌడ్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని చిన్నపడుగుపాడు బండారుమాన్యం కాలనీకి చెందిన కండె రవి, సత్యవతినగర్‌కు చెందిన సయ్యద్ రఫీ తమ ఇంటి ముందు పెట్టిన ద్విచక్రవాహనాలు చోరీకి గురైనట్లు ఇటీవల ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో పోతిరెడ్డిపాళెం వద్ద పాత ఎంప్లాయిస్ కాలనీలో దర్యాప్తు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని పట్టుకుని విచారించారు. కోవూరులోని శాంతినగర్‌కు చెందిన గందంశెట్టి రవీంద్ర, పెళ్లకూరుకాలనీకి చెందిన షేక్.కరీముల్లా, కడింబుడి నాగరాజులను నిందితులుగా తేల్చారు. వీరి వద్ద నుంచి కోవూరు, నెల్లూరు చిన్నబజారు, నెల్లూరు రూరల్, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు నవాబుపేట, ముత్తుకూరు, శ్రీకాళహస్తి, చిల్లకూరు, డక్కిలి పోలీస్టేషన్‌ల పరిధిలో చోరీకి పాల్పడిన 15 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

గ్రాట్యుటీలో మాయాజాలం

- ట్రెజరీ వింత పోకడ
- నష్టపోతున్న ఆర్టీసీ ఉద్యోగులు

కావలి, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో 2019-20వ ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. దీన్ని ప్రజా రవాణా శాఖ (పీటీడీ)గా మార్చారు. విధివిధానాల్లో మార్పులు జరిగాయి. వీటి కారణంగా సిబ్బంది ఆర్థికంగా నష్టపోతున్నారు.

కొందరికి భారీగా.. మరికొందరికి అరకొరగా

ఆర్టీసీలో ఉద్యోగి పదవీ విరమణ చేసేటప్పుడు సీలింగ్ లేకుండా గ్రాట్యుటీలో కోత విధించారు. పీటీడీలో మాత్రం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే రూ.16 లక్షల వరకే ఇస్తామని ఆంక్షలు విధించారని ఇన్నాళ్లు ట్రెజరీ అధికారులు చెప్పారు. ఈనిబంధన ముసుగులో ట్రెజరీ శాఖ అక్రమాలకు పాల్పడుతోంది. తమను సంతృప్తి పరిచిన వారికి సీలింగ్ ఆంక్షల్లో వెసులుబాటు కల్పిస్తున్నారు. ప్రధానంగా పీటీడీ ఉన్నతాధికారులు పాత విధానంలో లబ్ధి పొందుతున్నారు. గత నెలాఖరులో పదవీ విరమణ పొందిన ఓ ఉన్నతాధికారి రూ.45 లక్షల వరకు తీసుకోవడం వివాదాస్పదమైంది. ఈ విషయం కార్మికులకు తెలియడంతో ట్రెజరీ అధికారులను నిలదీస్తున్నారు.

ఆర్టీసీ లెక్కలో పొందితే..

ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులు ఎవరైనా పదవీ విరమణ పొందగానే పెద్దమొత్తంలో గ్రాట్యుటీ వచ్చినా అదే మొత్తాన్ని ప్రతి నెలా పింఛన్ చెల్లింపుల్లో దామాషాగా మినహాయించుకుంటారు. ఆర్టీసీ ఉద్యోగి తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి ప్రయోజనం ఉండడంతో ఆర్టీసీ లెక్కలో పదవీ విరమణ పొందే వారిని తెరవెనుక తాయిలాల కోసం ట్రెజరీ అధికారులు ఒత్తిళ్లు చేస్తున్నారు. ఆర్టీసీ పీటీడీగా మారిన అనంతరం జిల్లా పరిధిలో సుమారు 200 మంది, రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల మంది కార్మికులు పదవీ విరమణ పొందారు. సీలింగ్‌తో నష్టపోయామని వీరు అంటున్నారు.

అందరికీ ఇస్తాం

ఆర్టీసీ కార్మికులకు సీలింగ్ అమలు విషయంలో కొన్ని జిల్లాల్లో విభేదాలు నెలకొన్నాయి. జీవోల అమలులో కొంత తికమక నెలకొంది. మాకు అర్థం కానందున కార్మికులకు అలా ఇవ్వాల్సి వచ్చింది. తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చు. సీలింగ్ లేకుండానే గ్రాట్యుటీ మొత్తాన్ని ఇస్తాం.

– గంగాధ్రి, జిల్లా ఖజానా అధికారి, నెల్లూరు

గురుకుల విద్యార్థినులు.. చపాతీల తయారీపై విమర్శలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో ఉదయం అల్పాహారాన్ని విద్యార్థినులతో చేయించడంపై స్థానికంగా విమర్శలకు తావిచ్చింది. ఆదివారం మెనూలో భాగంగా చపాతీలు పెట్టారు. పాఠశాలలో 463మంది విద్యార్థినులు ఉండగా వంటచేసేందుకు నలుగురు సిబ్బంది ఉన్నారు. వీరందరికీ సకాలంలో చపాతీ అందించడం కష్టమవుతుండడంతో కొంతమంది విద్యార్థినులు సాయం తీసుకున్నారు. దీంతో స్థానికంగా విమర్శలు వచ్చాయి. చిన్నారులతో ఇలా పనిచేయించడమేంటని పలువురు ఆక్షేపించారు. దీనిపై ప్రిన్సిపల్ కామేశ్వరి మాట్లాడుతూ.. చపాతీలు త్వరగా చేసేందుకు 80మంది వరకు విద్యార్థినులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు. ఎప్పటినుంచో ఇలానే చేస్తున్నారని తెలిపారు.

బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు

నెల్లూరు(నేర విభాగం) : బాణసంచా అక్రమ నిల్వలపై నవాబుపేట పోలీసుల దాడులు చేసి కేసు నమోదు చేశారు. నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో రాజా ఇంటి మిద్దెపై టపాసులను అక్రమంగా నిల్వ చేశారు. ఈ సమాచారం అందుకున్న ఇన్స్పెక్టర్ అన్వర్‌బాషా తన సిబ్బందితో కలిసి దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు.

టపాసులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని ర.భ. సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఒకే ప్యానెల్ నామినేషన్లు వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా పి.మునెయ్య(తెలుగుగంగ ప్రాజెక్టు), కార్యదర్శిగా కె.కుమార్(ర.భ.) ఎన్నికైనట్లు వివరించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.విజయ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా జీవీఎస్ రవికుమార్, ఫైనాన్స్ సెక్రటరీగా మధుసూదన్, ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నాగప్రసాద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పి.రవికుమార్, పరిశీలకులుగా ఏపీ ఆర్‌డీఈఏ జిల్లా అధ్యక్షుడు మునావర్ వ్యవహరించారు.

కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

ఎస్ఈఐఎల్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంస్థకు రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కాయి. ఆదివారం లఖ్‌నవూలో ఆసియన్ హౌస్ కీపర్స్ అసోషియేషన్, క్లీన్ ఇండియా జర్నల్ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ హౌస్ కీపర్స్ సమ్మిట్-2024లో 'బెస్ట్ హౌస్ కీపింగ్ ప్రాక్టీసెస్' (పరిశ్రమల విభాగం)లో ప్రథమ అవార్డు, చెన్నైలో జరిగిన ఐఎన్ఎఫ్ హెచ్ఆర్ఏ అవార్డ్స్ 2024లో 'ఎక్సలెన్స్ ఇన్ హెల్త్‌స్టే వర్క్‌ప్లేస్' విభాగంలో బంగారు అవార్డును అందుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ అవార్డులను అడ్మినిస్ట్రేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ అల్తాఫ్, సీనియర్ మేనేజర్ పొడుగు నాగేశ్వరరావులు అందుకున్నారు. సంస్థ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ... మెరుగైన హౌస్‌కీపింగ్ పద్ధతులు, ఆరోగ్యకరమైన పని ప్రదేశాల విభాగాల్లో అవార్డులు దక్కటం గౌరవంగా భావిస్తున్నామన్నారు.

అవార్డు అందుకుంటున్న సంస్థ ప్రతినిధులు

సిబ్బంది సహకారంతో అభివృద్ధి

నెల్లూరు(బృందావనం) : సిబ్బంది సహకారంతోనే అటవీశాఖను అభివృద్ధి బాటలో నడపగలిగానని డీఎఫ్‌వోగా పనిచేస్తూ అనంతపురానికి బదిలీపై వెళ్తున్న బి.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నగర వనంలో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో వీడ్కోలు, అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు రేంజర్లు, డీఆర్వోలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ అధికారులు ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో ధర్మరాజు, ఏపీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పిచ్చిరెడ్డి, రేంజర్లు మాల్యాద్రి, రవీంద్రబాబు, శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న సామాజికఅటవీ విభాగం అధికారి శ్రీనివాసరెడ్డిని జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు.

డీఎఫ్‌వో చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న రేంజర్లు మాల్యాద్రి, రవీంద్రబాబు, శేఖర్.. పక్కన ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో ధర్మరాజు

సరదాగా సముద్రానికి వెళ్లొస్తూ ప్రమాదం

- ఆటోని ఢీకొన్న ట్రాక్టరు
- తెగిపోయిన బాలుడి కాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే

మిత్రులతో కలసి సరదాగా సముద్ర స్నానానికి వెళ్లారు. ఆనందంగా గడిపారు. తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈఘటనలో ఓబాలుడి కాలు తెగిపడింది. ఇది శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరులో ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడవిరాజుపాలేనికి చెందిన ఫ్లీటరు, శారమ్మ దంపతుల కుమారుడు అశోక్ చక్రవర్తితో పాటు మరో అయిదుగురు యువకులు సముద్ర స్నానానికి వెళ్లారు. అందరూ కలసి సంతోషంగా గడిపారు. సాయంత్రం ఆటోలో ఇంటికి వస్తున్నారు. గుడ్లూరులోని అడవిరాజుపాలెం మార్గంలోకి వెళ్లాక ఎమ్మెస్సార్ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టరు ఢీకొట్టడంతో బోల్తా పడింది. చోదకుడి పక్కన కూర్చున్న అశోక్ చక్రవర్తి అనే బాలుడికి ట్రాక్టరు వెనుక అమర్చిన ఇనుప దుక్కి అడ్డ తగలడంతో కాలు తెగి పడింది. 108 వాహనంలో బాలుడితో కాలును కందుకూరు ఆసుపత్రికి అక్కడి నుంచి ఒంగోలుకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు.

రాబందుల్లా వాలి.. దారిని మింగేసి

న్యూస్‌టుడే, వరికుంటపాడు

ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు రాబందుల్లా వాలిపోతున్నారు. సొంత భూమి మాదిరిగా భావిస్తున్నారు. నిరోధించడంలో అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ఖాళీ స్థలాలన్నీ మాయమవుతున్నాయి. అందుకు నిదర్శనమే మండల కేంద్రమైన వరికుంటపాడులో జరిగిన దారి ఆక్రమణ. గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో 565 జాతీయ రహదారి నుంచి తెలుగు గంగ ప్రాజెక్టుకు వెళ్లే రహదారిని 40 అడుగుల వెడల్పుతో ఏర్పాటుచేశారు. సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పాటుకానుండడంతో ఈప్రాంతంలో స్థలాలకు డిమాండ్ పెరిగింది. దీనిపై అక్రమార్కులు పోటీ పడి తమపరం చేసుకొని జామాయిల్ చెట్లు పెంచుతున్నారు. తెలుగు గంగ ప్రాజెక్టులో పరిధిలో ఉన్న సుమారు 3500 ఎకరాల భూమి అటవీ శాఖ పరిధిలో ఉంది. అక్కడే 200 మంది రైతులకు సంబంధించి పొలాలు జామాయిల్ సాగులో ఉన్నాయి. గతంలో ఆదారిన ఆవులు, ఎద్దులు రాకపోకలు సాగించేవి. దీన్ని ఆవుల బాట అని కూడా పిలుస్తున్నారు. తాజాగా నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైనుకు సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ నిర్మించే రైల్వే స్టేషన్‌కు ఇటుగానే వెళ్లాలి. వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి మండలాలకు చెందిన వారు ఈస్టేషన్ నుంచే ప్రయాణాలు సాగించాల్సి ఉంటుంది.



ఆక్రమణతో కనిపించని రహదారి

10 అడుగులకు కుచించుకుపోయి

40 అడుగుల వెడల్పుతో ఉండాల్సిన దారి ప్రస్తుతం కి.మీ మాత్రం 10 అడుగుల వెడల్పుతో ఉండగా ఆ తరువాత అసలు కనిపించడం లేదు. ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకొని రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

తొలగిస్తే ప్రయోజనం

ఆక్రమణకు గురైన తెలుగు గంగ ప్రాజెక్టు దారిని రెవెన్యూ అధికారులు సర్వే చేసి దారి స్వాధీనం చేసుకోవాలి. వసతి కల్పిస్తే ఎంతోమంది రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు తొలుగుతాయి. 20 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం.

– లింగం మాలకొండయ్య, వరికుంటపాడు

సర్వే చేయిస్తాం : శ్రీపూజ, సబ్‌కలెక్టర్, కందుకూరు

సర్వే చేయించి ఆక్రమణదారుల చెర నుంచి విముక్తి కల్పిస్తాం. ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. ఈమేరకు తహసీల్దారుకు ఆదేశాలిస్తాం.

వైకాపా నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

బిట్రగుంట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై బోగోలు మండల వైకాపా నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారని..చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌డీఏ నాయకులు ఆదివారం బిట్రగుంట ఎస్సై భోజ్యానాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఆధారాలు కూడా ఇచ్చారు. కావలి సీఐ పాపారావు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ నాయకులు ఎం.నాగేశ్వరరావు, సీహెచ్ వెంకటేశ్వర్లు (తెదేపా), వెంకటేష్ (జనసేన), ఎన్.శ్రీనివాసులు (భాజపా) మాట్లాడుతూ శనివారం బోగోలులో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎం.వీరరఘు, యు.మాచర్ల తదితరులు రాష్ట్ర వ్యంగ్య ప్రసంగాలు, అనుచిత వ్యాఖ్యలు ఉపయోగించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తెదేపా నాయకుల నుంచి ఫిర్యాదు అందుకుంటున్న ఎస్సై భోజ్యానాయక్

రైలు కిందపడి వృద్ధురాలి ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం) : గూడ్స్ రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మృతురాలికి సుమారు 50 నుంచి 55 ఏళ్లలోపు వయస్సు ఉంటుంది. నలుపురంగు టీషర్ట్, పసుపురంగు ప్యాంటు ధరించి ఉన్నారు. రైల్వే ఎస్సై జి.మాలకొండయ్య ఘటనాస్థలంలో పరిశీలించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

EENADU eClassifieds

REAL ESTATE

FLAT FOR SALE

1585 Sqft 3BHK North East Corner with full wood work, Flat 310 for Sale, Rohita Paradise B-Block, next to Girls Polytechnic, NLR. ✆ 73869 13216

1585 Sqft 3 BHK North East Corner with full wood work, Flat 310 for sale. Rohita Paradise B Block, next to girls polytechinic, opp. to Bollineni hospital ✆ 73869 13216

COMMERCIAL

For Rent: మాగుంట లేఅవుట్ లెక్చరర్స్ కాలనీ, 4వ వీధిలో 20x28 Sft గల కమర్షియల్ Space అద్దెకు ఇవ్వబడును. ✆ 94402 77361

JOBS

We are hiring! Immediate Joining Nellore Reputed Jewellery Showroom Jain Gold. Hardworking candidates with at least 2 to 3 Yrs Exp & Must Computer Knowledge in the Jewellery field. Sales Executives M/F, Cashier - F, Water Boy. Attractive Salary. Walk-In-Inerview 10 AM to 12 Noon. Contact: 81250 00171

నెల్లూరు టౌన్ ఏరియాలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి: ✆ 79936 54234 / 8328122133.

DENGROW MAA GARMENTS Musunuru, KAVALI
WANTED
మా గార్మెంట్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన
1. టైలరింగ్ సూపర్‌వైజర్స్ - 2
2. టైలర్స్ - 15
3. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ సేల్స్ - 2
ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్
ఉచిత వసతి కలదు ☎ 99851 22439, 99620 46751

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను / షెషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటివని పంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. ✆ 89776 39662, 89776 39663.

హిమక్రీమ్ ICE CREAM SHOP నందు SHOP పనులు మరియు ఇంటి పనులు చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: రూ. 10,000/-., Auto Charges ఇవ్వబడును. Contact: 78010 34111

నెల్లూరు వేదాయపాళెం నందు ఇంట్లో వాచ్ మెన్ గా పనిచేయుటకు బార్యాభర్తలు మరియు వంట మనిషి కావలెను. సంప్రదించండి. ✆ 98855 28912

వేర్‌హౌస్‌కు సిబ్బంది కావలెను
నెల్లూరులోని ప్రముఖ షాపింగ్ మాల్ వేర్‌హౌస్‌లో పని చేసేందుకు ఆయా రంగాలలో అనుభవం గల సిబ్బంది (యువతీ యువకులు) కావలెను.
❖ అకౌంట్స్ H.R ❖ సిస్టమ్ ఆపరేటర్స్ (సాఫ్ట్‌వేర్ ❖ హార్డ్‌వేర్ ❖ బయోమెట్రిక్ ❖ బార్‌కోడ్) ❖ గోడౌన్ ఇన్‌ఛార్జ్ ❖ మేస్త్రీలు ❖ సెక్యూరిటీ గార్డ్స్ ❖ బార్‌కోడ్ స్టిక్కరింగ్ ❖ ఎలక్ట్రీషియన్స్
ఆసక్తి గలవారు తే. 2-10-2024 బుధవారం ఉ. 10 గం॥ నుంచి సా॥ 5 గం॥లలోగా తమ పూర్తి బయోడేటాతో నేరుగా క్రింది అడ్రస్‌కు హాజరు కాగలరు.
Cont: 91002 98885
పూజిత గ్రాండ్ హోటల్, బొగ్గులగడ్డ వారి వీధి, Old రాధా థియేటర్, ట్రంకురోడ్, నెల్లూరు.

అధిక సంపదలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇష్ట, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇష్ట, షావులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు.. నెల్లూరు 80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్నట్లయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించని సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కళ్లకు గంతలు.. కనిపించని గుంతలు

ప్రభుత్వ కార్యాలయాల వద్ద దెబ్బతిన్న రోడ్డు

ఇది ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారి. నిత్యం వాటిలో పనిచేసే అధికారులు ఈదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. గుంతల్లో అవస్థలు పడుతుంటారు. అయినా ఈమార్గంలో పడిన గోతులు వారి కళ్లకు కనిపించడం లేదు. మాకెందుకులే.. మన ప్రాంతం కాదుగా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. నిర్లక్ష్యానికి ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా రాత్రిళ్లు గ్రామస్థులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. పది గ్రామాలకు పైగా ప్రజలు ఉపయోగిస్తుంటారు. కార్యాలయాలకు నిత్యం వివిధ పనులపై గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారు. వీరంతా నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. అయినా వారికి పట్టడం లేదు. దీన్ని బాగు చేయాలని పాలకులను ఎన్నిసార్లు వేడుకున్నా చెవికెక్కించుకోవడం లేదు. ఇదీ విజమూరు- చాకలకొండ రోడ్డు పరిస్థితి. ఇక్కడే తహసీల్దారు, మండల పరిషత్, నీటిపారుదల, సబ్ ట్రెజరీ కార్యాలయాలు తదితర కార్యాలయాలు ఉన్నాయి. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ ఫయాజ్ మాట్లాడుతూ మరమ్మతులకు రూ. 1.60 కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు చేయిస్తామని వివరించారు. **- విజమూరు, న్యూస్‌టుడే**

తొలగని అడ్డంకులు.. ఆయకట్టుకు అందని నీరు

సోమశిల జలాలు చెంతనే ప్రవహిస్తున్నా.. ఆ గ్రామాల్లోని పొలాలకు నీరందని పరిస్థితి. మూడు దశాబ్దాలుగా పంటలు సాగుచేసుకునేందుకు వీల్లేకపోవడంతో భూములన్నీ బీడుగా మారుతున్నాయని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, చేజర్ల

- కాలువ ● ఆయకట్టు (ఎకరాల్లో)
- ప్రయోజనం పొందే గ్రామాలు

2 ఎల్ మూడు వేలు
తెలుగురాయపురం, కేటితీర్థం, కాకివాయి, తూర్పుకంభంపాడు

15ఎల్ రెండు వేలు నాగులవెల్లటూరు, ఎనమదల, బిల్లుపాడు, మడపల్లి

34, 35 ఎల్ అయిదు వేలు
అమ్మవారిపాలెం, ప్రభగిరి పట్నం, సందివాయి, కందమూరు, నావూరుపల్లి

సోమశిల దక్షిణ కాలువ 72 కి.మీ మేర కలువాయి, చేజర్ల, పొదలకూరు, నెల్

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

నిఘా కళ్లుగప్పి ఇసుక దందా!

మన్నేరులో ఇసుక తవ్విన ప్రాంతం

గుడ్లూరు, కందుకూరు, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ తరలింపు నియోజకవర్గంలో కొందరికి ఉపాధిగా మారింది. పోలీసుల నిరంతర నిఘా ఉన్నా యథేచ్ఛగా ఇసుక తరలిస్తుండటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సెప్టెంబరులో ఇప్పటి వరకు గుడ్లూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాల్లో పోలీసులు అక్రమ ఇసుక తరలిస్తున్న 70 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని అపరాధ రుసుం విధించారు. అయినా మళ్లీ తరలిస్తూనే ఉన్నారు.

కామధేనువులా మన్నేరు

నియోజకవర్గంలోని లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు నుంచి ఉలవపాడు మండలంలోని బద్దిపూడి వరకు మన్నేరు ప్రవహిస్తోంది. వర్షాకాలం మినహాయించి మిగిలిన సమయాల్లో నీరుండదు. దీంతో ఇసుక తరలింపుదారులకు ఇది కామధేనువులా మారింది. ప్రధానంగా లింగసముద్రం మండలం వీఆర్‌కోట, వలేటివారిపాలెం మండలం కళవళ్ల, కందుకూరు మండలం పాలూరు, దొండపాడు, గుడ్లూరు మండలం పూరేటిపల్లి, రాళ్లపాడు, గుండ్లపాలెం, ఉలవపాడు మండలం బద్దిపూడి నుంచి నిత్యం 50పైగా ట్రాక్టర్ల ఇసుకను కావలి, పామూరు, కందుకూరు ప్రాంతాలకు తరలిస్తున్నారు.

ఉప్పుటేరు నుంచీ..

గుడ్లూరు మండలంలోని పెదలాటరపి, జానికుంపేట, పెదపవని సమీపంలోని ఉప్పుటేరు నుంచి ఇసుకను కావలికి తరలిస్తున్నారు. గుడ్లూరు పోలీసులు నరసాపురం, గుడ్లూరు, తెట్టు వద్ద నిఘా ఉంచడంతో ఇసుక ట్రాక్టర్లు దొరుకుతున్నాయి.

రాత్రి సమయాల్లో..

రాత్రి సమయాల్లో కూలీలతో ట్రాక్టర్లకు ఇసుక నింపుతారు. వీటిని పట్టణ ప్రాంతాలకు తరలించి ఒక్కో ట్రక్కు ఇసుకను రూ.4వేలకు విక్రయిస్తున్నారు. ఒక్కో ట్రాక్టరు రోజుకు రెండు ట్రిప్పులు తరలిస్తున్నారు. ఖర్చులు పోను రోజుకు రూ.5వేలు మిగులుతోంది. దీంతో ఇసుక తరలింపు సులభంగా డబ్బులు సంపాదించే మార్గంగా మారింది. నియోజకవర్గంలోరెండు నెలల కాలంలో సుమారు వందకు పైగా ట్రాక్టర్లు కొనుగోలు చేసినట్లు సమాచారం.

పట్టుకున్నప్పటికీ.. పదేపదే అదే అక్రమం

గుడ్లూరు మండలంలోని గుడ్లూరు, గుండ్లపాలెం, లింగసముద్రం మండలం పెదపవని, పాలూరు దొండపాడు నుంచి ఇసుక తరలింపుదారులు ఎక్కువగా ఉన్నారు. ఎన్నిసార్లు ట్రాక్టర్లు పట్టుకున్నా వెనక్కి తగ్గడం లేదు. కొందరు పగటి పూట కూడా తరలిస్తుండటంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

నిఘా మరింత పెంచుతాం..

మంగారావు, సీఐ గుడ్లూరు

ఎట్టిపరిస్థితుల్లోనూ ఇసుక అక్రమంగా తరలిపోనివ్వం. నిఘా మరింత పెంచుతాం. రోజూ అక్రమ ఇసుక ట్రాక్టర్లను నియోజకవర్గంలో పట్టుకుంటున్నాం. జరిమానా విధిస్తున్నాం. సిబ్బంది కొరత ఉంది. అయినా తనిఖీలు చేస్తున్నాం.

పల్లెకు మంచి రోజులొస్తున్నాయ్!

ఉదయగిరిలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

ఉదయగిరి నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది మండలాలుండగా 143 పంచాయతీలున్నాయి. గత నెల 23వ తేదీ అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన వాటిపై ప్రజలు చెప్పిన పలు అభివృద్ధి పనులను అధికారులు గుర్తించారు. కాలువలు, రోడ్లు నిర్మాణం చేపట్టాలని, చెరువు కట్టలపై కంప చెట్లు తొలగించాలని, పండ్ల తోటల పెంపకం చేపట్టాలని, కందకాలు తవ్వించాలని సూచించారు. గ్రామాల్లో సిమెంటు, గ్రావెల్ రోడ్లు, మురుగుకాలువలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో ఉపాధి పనులు నామమాత్రంగా జరిగాయి. ఇందులో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయి. దీంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

రోడ్లకు మొదటి ప్రాధాన్యం

గత ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాలకు వెళ్లేవి, అంతర్గత రహదారులు దారుణంగా తయారయ్యాయి. గుంతల్లో చారెడు మట్టి పోసిన దాఖలాల్లేవు. ఈక్రమంలో గ్రామసభల్లో గుర్తించిన పనుల్లో అధికంగా రహదారుల నిర్మాణంపైనే వినతులు రావడం విశేషం. చెరువుల పరిస్థితి దారుణంగా ఉందని, వీటికి కూడా మరమ్మతులు చేపడితే మేలు జరుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. పండ్ల తోటలు, బీడు భూములను వ్యవసాయ యోగ్యానికి మార్చాలని ఎస్సీ, ఎస్టీ వర్గాల రైతులు ఎదురు చూస్తున్నారు.

గ్రామ సభల్లో పనుల గుర్తింపు

మండలాల వారీగా గుర్తించిన పనులు

మండలం	పంచాయతీలు	గుర్తించిన పనులు
దుత్తలూరు	17	135
ఉదయగిరి	17	256
వింజమూరు	12	1139
సీతారామపురం	14	856
వరికుంటపాడు	24	1270
జలదంకి	17	2217
కలిగిరి	23	2390
కొండాపురం	19	1150

ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం

బ్రహ్మాయ్య, ఏపీవో

గ్రామసభల్లో ప్రజలు సూచించిన పనులు చేసేందుకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. రహదారుల నిర్మాణంపై అధిక సంఖ్యలో వినతులు వచ్చాయి. అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకుంటున్నాం.

చంద్రబాబుపై విమర్శలొద్దు: మాలేపాటి

కావలి, న్యూస్‌టుడే: తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైకాపా నాయకులు విమర్శలు చేయడం తగదని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ మాజీ బాధ్యులు మాలేపాటి సుబ్బానాయుడు సూచించారు. ఆదివారం తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రతో కలసి పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. తిరుమల లడ్డూ ఒకప్పుడు ఎలా ఉండేదో, వైకాపాలో ఎలా చేశారో అందరికీ తెలిసిందేనన్నారు. అలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతూ కూడా తమ పార్టీపై ప్రతిగా విమర్శలు అర్థరహితమన్నారు. ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

సార్వత్రిక పాఠశాలకు అనుమతి

అల్లూరు, న్యూస్‌టుడే : అల్లూరుపేటలోని (సుబ్బయ్య) ఉన్నత పాఠశాలలో సార్వత్రిక తరగతులకు అనుమతి వచ్చిందని ప్రధానోపాధ్యాయుడు చెంచయ్య వెల్లడించారు. వివరాలకు పాఠశాలలో తమను సంప్రదించాలని సూచించారు.

తీగజాతి మొక్కల తొలగింపు

ఉలవపాడు :

విద్యుత్తు పరివర్తకం ఫ్యూజ్ బాక్సుకు అల్లుకున్న తీగ జాతి మొక్కలను ఆదివారం సిబ్బంది తొలగించారు. 'ఈనాడు'లో విద్యుత్తు 'పరివర్తకం చుట్టూ మొక్కలే'.. శీర్షికతో వార్త ఆదివారం ప్రచురితమైంది. దీంతో ఏఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలోమొక్కలను తీసి వేయించారు.

కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు నందు

O.S. 190 / 22

ఎదిరీలు:-

జంపాల మాల్యాద్రి ..వాది

వర్సెస్

సాదినేని మస్తాన్ నాయుడు ...ప్రతివాదిటు

సాదినేని మస్తాన్ నాయుడు, తండ్రి, **సుబ్బారాయుడు,** గొట్టిగుండాలపాళెం గ్రామం, కొండాపురం (మం), నెల్లూరు జిల్లా.

అనువారికి పై నెంబరు దావాలో వాది తన ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసుకొని ఉన్నందున నోటీసు నిమిత్తం వాయిదా **తే: 1-10-24దినకు** వేయబడి ఉన్నది. కావున ఆ దినమున **ఉ॥ 10-30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీకుగల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిపక్షంలో మీ పరోక్షమునందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 1-10-2024

ఇట్లు: **పువ్వాడ ప్రసాద్, బి.ఎల్.,**

వాది తరపున అడ్వకేటు, కావలి.

Cell: 94403 34204

కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు నందు

I.A. 299 / 22

O.S. 190 / 22

ఎదిరీలు:-

జంపాల మాల్యాద్రి ..పిటిషనర్ / వాది

వర్సెస్

సాదినేని మస్తాన్ నాయుడు .. రెస్పాండెంట్ / ప్రతివాదిటు

సాదినేని మస్తాన్ నాయుడు, S/o **సుబ్బారాయుడు,** గొట్టిగుండాలపాళెం గ్రామం, కొండాపురం (మం), నెల్లూరు జిల్లా.

అనువారికి పై నెంబరు దావాలో పిటిషనర్ / వాది ప్రోనోటు దావా దాఖలు చేసుకొని ఉండి మీ స్వాధీనానుభవములో ఉన్న ఆస్తిని జప్తుచేయమని కోరి పిటిషన్ దాఖలు చేసుకొని ఉన్నందున, నోటీసు నిమిత్తం వాయిదా **తే: 1-10-24 దినకు** వేయబడి ఉన్నది. కావున ఆ దినమున **ఉ॥ 10-30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీకుగల అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిపక్షంలో మీ పరోక్షమునందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 1-10-2024

ఇట్లు: **పువ్వాడ ప్రసాద్, బి.ఎల్.,**

పిటిషనర్ / వాది తరపున అడ్వకేటు, కావలి.

Cell: 94403 34204

అధికారులూ..ఇటు చూడరూ!

ఈచిత్రం చూశారా... రహదారి వెంట కంపకర్ర చెట్లు ఎలా పెరిగాయో! ఈమార్గంలోనే ఎస్సీ, బీసీ వసతిగృహాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈదారి మొత్తం ఇలా పెరిగాయి. అధికారులు స్పందించి వీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈవిషయాన్ని వసతిగృహ సంక్షేమాధికారి రమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, సీతారామపురం**

ఈ రోడ్లనూ బాగు చేయరే?

ఇది కావలి మండలంలో జాతీయ రహదారి నుంచి సర్వాయపాలెం, ఆనెమడుగు, బైనేటివారిపాలెం, తదితర గ్రామాలకు వెళ్లే రహదారి. పలు చోట్ల ధ్వంసమైంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నియోజకవర్గ పరిధిలోని తుమ్మలపెంట, దగదర్తి-బుచ్చి రహదార్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. అలాగే దీన్ని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కావలి**

కాలువ కాదిది!

దుత్తలూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాలెం- లక్ష్మీపురం మార్గమధ్యంలో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతుండడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కూడా పలుమార్లు అధికారులకు తెలిపినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై పంచాయతీరాజ్ ఏఈ రవీంద్రనాథ్ మాట్లాడుతూ పరిశీలించి రోడ్డుపై నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, దుత్తలూరు**

పని చేయని తాగునీటి పథకం

మండలంలోని వెలుపోడులో తాగునీరందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆధార్ కార్డులు లేక పోవడంతో రేషన్‌కారులు ఇవ్వలేదు. దీంతో రేషన్ అందక వారు అవస్థలు పడుతున్నారు. వీధిదీపాలు లేకపోవడంతో రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలపై కూటమి నేతలు ఎంపీడీవో శ్రీదేవితో చర్చించారు. సమస్యలను పరిశీలించి న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. **- న్యూస్‌టుడే, దగదర్తి, కావలి**

ఎమ్మెల్యే పనితీరు బాగుంది: సుకుమార్‌రెడ్డి

కావలి, న్యూస్‌టుడే: ప్రస్తుత తెదేపా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పనితీరు బాగుందని వైకాపా నియోజకవర్గ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి ప్రశంసించారు. ఆదివారం కావలిలోని తన స్థిరాస్తి క్షేత్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే అయిన నాలుగు నెలల్లోనే మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఏళ్ల తరబడి కలసి నడిస్తే తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

ఇళ్లలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలి: సీఐ

కావలి, న్యూస్‌టుడే: ఇంటింటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కావలి గ్రామీణ పోలీసు స్టేషన్ సీఐ రాజేశ్వరరావు సూచించారు. ఆదివారం పట్టణంలోని ముసునూరు ఉపాధ్యాయ కాలనీ వాసులతో సమావేశమయ్యారు. సమావేశంలో కాలనీ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం సీసాల స్వాధీనం

అనధికారికంగా మద్యం సీసాలను అధిక సంఖ్యలో తీసుకెళ్లి సొంత ఊరైన సిరిపురంలో అధిక ధరలకు విక్రయిస్తున్న తుళ్లూరు శ్రీహరి అనే యువకుడ్ని కావలి గ్రామీణ సీఐ రాజేశ్వరరావు పట్టుకున్నారు. అతని నుంచి 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కావలి : 80080 51666, 91548 46698

కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య : శ్రీరంగరాజపురం ఎస్సీ కాలనీలో వీధి దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయి. **-వెంకటేశ్వర్లు, శ్రీరంగరాజపురం**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- యశోధర, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

? కలవళ్ల, వీఆర్ కోట గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా మారింది. వర్షాలకు గుంతలు పడ్డాయి. వీటిలో నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **- కొండయ్య, స్థానికుడు**

✓ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. అనుమతి రాగానే పనులు చేస్తాం. **- గోపీచంద్‌రెడ్డి, పీఆర్ ఏఈ - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

? బోగోలు పంచాయతీ ప్రారంభంలోనే సిమెంట్ రోడ్డు గుంత ఏర్పడింది. **- మహ్మద్‌బాషా**

✓ మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా చూస్తాం. **- జహీర్, పంచాయతీ కార్యదర్శి, బోగోలు - న్యూస్‌టుడే, బిట్రగుంట**

? స్థానిక ప్రధాన వీధిలో మురుగుకాలువల్లో పూడిక తీస్తున్నారు. దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. **- సువర్ణరావు, గుడ్లూరు**

✓ బ్లీచింగు పొడి చల్లించి కాలువలపై బండలు ఏర్పాటుచేస్తాం. **- మహేశ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గుడ్లూరు**

? తాతా హోటల్ బస్టాండ్ సమీపంలో రోడ్డు అంచున సిమెంట్ బల్ల ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతోపాటు ప్రమాదం పొంచి ఉంది. **-అంకయ్య, గ్రామస్థుడు**

✓ రోడ్డు అంచున లేకుండా మార్పిస్తాం. **-మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, పెంట్రాల - న్యూస్‌టుడే, లింగసముద్రం**

మినరల్ వాటర్ ప్లాంటుకు శంకుస్థాపన

కొండాపురం : మండలంలోని భీమవరప్పాడు అరుంధతీయవాడలో ఆదివారం మాజీ సర్పంచి చాగంటి కృష్ణ, శ్రీనివాస్ గురుదేవ్ మినరల్ ప్లాంటు పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఈప్లాంటు మంజూరైందని కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో నాదెళ్ల రామ్మూర్తి, జనసేన, భాజపా నాయకులు రమేష్, కొమ్మి కోటయ్య, బంగారయ్య, వెంకటేశ్వర్లు, కె.సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సత్కారం

బిట్రగుంట : వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉంటూ వివిధ వృత్తుల్లో రాణిస్తున్న గుత్తి ప్రభాకర్, రమణారెడ్డిని ఆదివారం బిట్రగుంట క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు స్పర్జన్‌రాజ్, ఎన్.శ్రీనివాసులుయాదవ్ కొత్తగా చేరే సభ్యులకు ఆహ్వానం పలికారు.

ఉదయగిరిలో మోడల్ టెట్ పరీక్ష

ఉదయగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం

పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

నియోజకవర్గ స్థాయిలో మోడల్ టెట్ పరీక్ష నిర్వహించారు. 40 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు కె.చంద్రశేఖర్‌రెడ్డి, నాయబ్, రంతుజానీ, ఫణిరాజు, సుబ్బారెడ్డి, రామకృష్ణ, ఖాదర్‌బాషా, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన వరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాలు

దగదర్తి : గ్రామంలోని వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉట్టి కొట్టే కార్యక్రమం, అనంతరం లడ్డూ వేలం నిర్వహించారు. స్వామి వారికి మేళతాళాలతో శనివారం రాత్రి గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనం చేశారు.

సంక్షిప్త సమాచారం

పంచాయతీ కార్యదర్శి హఠాన్మరణం

గుడ్లూరు : మండలంలోని పోట్లూరు పంచాయతీ కార్యదర్శి పాలకీర్తి ప్రసాద్(42) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మూడు సంవత్సరాలుగా పోట్లూరు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన స్వస్థలం కందుకూరు గ్రామీణ మండలంలోని మహదేవపురం. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సహచర ఉద్యోగులు సంతాపం తెలిపారు.

తొమ్మిది ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

గుడ్లూరు : మండలంలోని గుండ్లపాలెం సమీపంలో మన్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను ఆదివారం ఎస్సై వెంకటరావు తన సిబ్బందితో కలసి స్వాధీనం చేసుకున్నారు. వీటికి అపరాధ రుసుం విధించనున్నట్లు తెలిపారు.

డీయస్సార్‌లో ఉచిత వైద్య శిబిరం

అల్లూరు : గ్రామంలోని డీయస్సార్ ఛారిటబుల్ ట్రస్టులో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దేవి రెడ్డి దశరథరామిరెడ్డి, నాయకులు బీద గిరిధర్, బండి శ్రీనివాసులురెడ్డి, ట్రస్టు మేనేజర్ అనిల్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కందుకూరు పట్టణం : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగిన సభకు హాజరై తిరిగి కందుకూరు వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అరిస్టాటిల్ కుటుంబానికి దళిత నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. దళిత సంఘం నాయకుడు నీలం నాగేంద్రం ఆదివారం మృతుని కుటుంబీకులకు రూ.25 వేలు అందజేశారు. వీరి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

కందుకూరు పట్టణం : గుర్రం జాషువా జయంతి పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీంద్ర పాల్గొన్నారు. రచయిత పాటిబండ్ల ఆనందరావు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డి.భిక్షాలు మాట్లాడారు.

తెలుగును పాలనా భాషగా అమలు చేయాలి

దగదర్తి: తెలుగును పాలనా భాషగా అమలు చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కోరారు. గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాలనా వ్యవహారాలను తెలుగులో నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్య మాతృ భాషలో అభ్యసించకుంటే మృత భాషగా మారే ప్రమాదముందని యునెస్కో హెచ్చరించిందన్నారు.

రేపు చెకుముకి ప్రతిభ పరీక్ష

వింజమూరు : గ్రామంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి ప్రతిభ పరీక్ష జరుగుతుందని జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రతినిధులు జి.చెంచలబాబు, జి. కామాక్షయ్య తెలిపారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన జట్లు మండల స్థాయి పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

ఎంఈవో షావుద్దీన్ సేవలు మరువలేనివి

వరికుంటపాడు : మండల పరిషత్తు కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దీన్ దంపతులను ఆదివారం ఘనంగా సన్మానించారు. తెదేపా, భాజాపా, జనసేన, వైకాపా నాయకులతోపాటు ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన

ఎంఈవో షావుద్దీన్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సేవలను మరువలేమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

ఉదయగిరి : స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన షేక్ మహమ్మద్‌గౌసును ఎంఈవోలు షేక్ మస్తాన్‌వలి, తోట శ్రీనివాసులు, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆదివారం సన్మానించారు. కార్యక్రమంలో విశాంత్ర ఎంఈవోలు ఓబుల్‌రెడ్డి, అల్లాభక్షు, సర్పంచి గౌస్‌మొహిద్దీన్, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్ర క ట న

మా క్లయింట్ అయిన ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సింగరాయకొండ గ్రామం, ప్రస్తుత నివాసం వై.ఎస్.ఆర్. జిల్లా, మైదుకూరు మండలం, ఒనిపెంట గ్రామ కాపురస్తులు **జగన్నాథం వంశీకృష్ణ భార్య జగన్నాథం సావిత్రి** నాకిచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా:-

మా క్లయింట్ **నెల్లూరు జిల్లా, కొండాపురం మండలం, గుడవల్లూరు గ్రామ పంచాయతీ, భూమిల్లవారిపాళెం గ్రామ కాపురస్తులు అయిన లేట్ నంబూరి శ్రీరాములు భార్య నంబూరి సుబ్బరత్నమ్మ, లేట్ నంబూరి శ్రీరాములు కుమారుడు నంబూరి అఖిలష్, లేట్ నంబూరి శ్రీరాములు కుమార్తె నంబూరి అమృత మరియు లేట్ నంబూరి శ్రీరాములు కుమారుడు నంబూరి అఖినయ్‌లపై కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో O.S.No. 510/2023** నంబరున **రూ. 7,74,000/-** (అక్షరములు ఏడు లక్షల డెబ్భై నాలుగు వేల రూపాయలు) దావా పరిహారం కొరకు ప్రామిసరీ నోటు దావా దాఖలు చేసిఉన్నారు. సదరు దావాలో **I.A. No. 515/2023** నంబరున **లేట్ నంబూరి శ్రీరాములు** S/o. **గంగయ్యకు** చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన అటాచ్‌మెంట్ పిటిషన్ కూడా దాఖలుచేసి ఉన్నారు. సదరు కేసు కందుకూరు కోర్టులో **29.11.2024**వ తేదీకి వాయిదా వేయబడి ఉన్నది. సదరు దావా షెడ్యూలు ఆస్తికి సంబంధించి ప్రతివాదులు ఎటువంటి క్రయవిక్రయాలు జరిపిన యెడల సదరు క్రయవిక్రయాలు మా క్లయింట్‌కు బద్ధపరచవని, చట్టరీత్యా చెల్లవని యావన్మందికి తెలియజేయడం అయినది. ఒకవేళ కోర్టును కూడా ధిక్కరించి విక్రయాలు జరిపిన యెడల వారిని సదరు దావాలో రెస్పాండెంట్లుగా చేర్చి ప్రాసిక్యూట్ చేయుదమని ఇందుమూలముగా తెలియజేయు చున్నాము. ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి సదరు **లేట్ నంబూరి శ్రీరాములు** S/o. **గంగయ్య** పేరున ఉన్న ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మా క్లయింట్ వద్ద ఉన్నది.

షెడ్యూలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ - కందుకూరు రెవెన్యూ డివిజన్- వింజమూరు సబ్ రిజిస్ట్రేషన్- కొండాపురం రెవెన్యూ మండలం - గుడవల్లూరు గ్రామ పంచాయతీ సర్వే నెం. 480, విస్తీర్ణం య. 0.04 సెంట్లు లేక 193.6 చదరపు గజాలు ఇంటి ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు, దక్షిణం, పడమర:** సర్వే నెం. 480రు, మిగిలిన స్థలం **ఉత్తరం:** బజారు.

కందుకూరు
తేది: 29.09.2024

బక్కముంతల వెంకటేశ్వర్లు, B.Sc., BLISc, BL, LLM
అడ్వకేటు & నోటరీ, కందుకూరు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(భారత ప్రభుత్వరంగ సంస్థ) పామూరు బ్రాంచ్, సత్యనారాయణస్వామి గుడి ఎదురుగా, నెల్లూరు రోడ్డు, పామూరు, ప్రకాశం జిల్లా-523108. టెలిఫోన్ నెం.8886172119, ఇ-మెయిల్ : ubin0804436@unionbankofindia.com

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (యాక్టు 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు)/ హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) మెస్సర్స్ శ్రీ బాలాజీ మినరల్స్ (ఋణగ్రహ

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

సన్మానం అందుకుంటున్న ఆర్డీవో మధులత

ఆత్మకూరులో సేవలు సంతృప్తినిచ్చాయి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు డివిజన్‌లో సేవలు సంతృప్తినిచ్చాయని ఆర్డీవో మధులత పేర్కొన్నారు. బదిలీపై వెళుతున్న ఆమెను ఆర్డీవో కార్యాలయంలో సిబ్బంది ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

కోవూరు, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు పట్టణంలోని పోలీస్టేషన్‌లో మండలంలోని రౌడీ షీటర్లకు ఆదివారం ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు.

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలో శనివారం రాత్రి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. సీఐ సుబ్బారావు చవటపాళెం గ్రామంలో, ఎస్సై ఆంజనేయులు కనుపూరు గ్రామంలో రాత్రి పర్యటించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: పొదలకూరు మండలం అల్లుర్తి గ్రామంలో విద్యుత్తు నియంత్రికలు చోరీకి గురయ్యాయి. కొత్తవి ఏర్పాటు చేయాలి. – రమణయ్య, రైతు

సమాధానం: పోలీసులకు ఫిర్యాదు చేశాం. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తాం. – శ్రీకాంత్, ఏఈ

? విడవలూరులోని మసీదు కూడలిలో చిన్నపాటి వర్షానికే.. నీరు రోడ్డుపై నిలిచిపోతుంది. – స్థానికులు

✔ పరిశీలించి సమస్యకు తగిన చర్యలు తీసుకుంటాం. – ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

? కోవూరులోని సాయిబాబాగుడి రోడ్డు కాలనీలో గత నెల రోజులుగా వీధి దీపం వెలగడం లేదు. – రవీంద్రబాబు, కోవూరు

? కోవూరులోని జంగంవారి వీధిలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఖాళీ స్థలంలో వ్యర్థాలను వేస్తున్నారు. – జ్యోతి, జంగంవారి వీధి, కోవూరు.

✔ సిబ్బందిని పంపించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. – శివకుమార్, ఈవీ, కోవూరు

వ్యాధులపై అశ్రద్ధ చేయొద్దు

విడవలూరు, న్యూస్‌టుడే: నరాల వ్యాధులపై అశ్రద్ధ చేయొద్దని నరాల వైద్య నిపుణులు డాక్టర్ బిందు మీనన్ అన్నారు. విడవలూరు మండలంలోని వావిళ్ల జడ్పీ హైస్కూల్ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. సుమారు 150 మందికి పక్షవాతం, మూర్ఛ, తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచి ఏటూరు రాజేశ్వరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు హరిరెడ్డి, జనసేన మండలాధ్యక్షుడు కమతం శ్రీనాథ్, తెదేపా నాయకుడు మోర్ల శివ పాల్గొన్నారు.

వైభవం.. గంధోత్సవం

కసుమూరు దర్గా వద్ద భక్తుల సందడి

వెంకటాచలం, న్యూస్‌టుడే: కసుమూరులోని హజరత్ సయ్యద్ కరీముల్లాషా ఖాద్రి ఉరఫ్ కలేషా పీర్ మస్తాన్‌వలీ 247వ గంధ మహోత్సవాలు ఆదివారం వేడుకగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను తిలకించేందుకు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు, యాత్రికులు తరలి వచ్చారు. దర్గాతో పాటు ప్రాంగణాన్ని పూలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. వేకువ జామున దర్గాలో ముజావర్లు ప్రత్యేక పూజ, ప్రార్థనలు చేశారు. భక్తులు సఫాబావి (దేవుని బావి)లో స్నానాలు చేసి దర్గాను దర్శించుకున్నారు. తలనీలాలు సమర్పించారు. భక్తులు చందన్ మహల్, దర్గా ప్రాంగణం, చెరువుకట్టలపై సేదతీరారు. నెల్లూరు నుంచి ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు నడిపింది. వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ ఖుదావన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గంధోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి చందన్ మహల్ నుంచి గంధం గ్రామోత్సవంగా బయలుదేరి సోమవారం వేకువజామున దర్గాకు చేరుతుంది. అక్కడ పకీర్ల ప్రార్థనలు, ముజావర్ల పూజలు అనంతరం గంధ లేపనాన్ని దర్గాకు పూస్తారు. అనంతరం భక్తులకు గంధం పంపిణీ చేస్తారు. జయకుమార్, రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన కచ్చేరి ఆకట్టుకుంది.

కసుమూరులో ప్రత్యేక కచ్చేరి

అనుమసముద్రంపేట: ప్రసిద్ధ ఏఎస్‌పేట దర్గా ఖాజానాయబ్‌రసూల్ స్వాముల 251వ గంధమహోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాలు, చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తులతో దర్గా కిక్కిరిసింది. దర్గా వద్ద పోలీసులు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. విడతల వారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు. దర్గా తరపున ఉచిత తాగునీటిని, నిరంతర అన్నదానం నిర్వహిస్తున్నారు. పంచాయతీ తరపున ట్యాంకర్లతో తాగినీటిని పంపిణీ చేస్తున్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానమైన గంధ మహోత్సవం ఆదివారం తెల్లవారుజామున 2 గంటల నుంచి ప్రారంభం కానుంది. గంధం ఊరేగింపు తిలకించేందుకు, గంధం పొందేందుకు భక్తులు దర్గా వద్దకు చేరుకున్నారు. గంధోత్సవంలో భాగంగా శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో గంధం దంచే కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో ఏఎస్‌పేట దర్గా

జనసేన నాయకుల పూజలు

ఆత్మకూరు, సంగం, న్యూస్‌టుడే: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆత్మకూరు నుంచి సంగం వరకు ఆదివారం పాదయాత్ర చేపట్టారు. అనంతరం సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో జనసేన ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. నాయకులు, వీరమహిళలు హాజరయ్యారు. **బుచ్చిరెడ్డిపాళెం:** డిక్లరేషన్ ఇచ్చి తిరుమలలోని వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోమంటే మాజీ సీఎం జగన్ వెనకడుగు వేస్తున్నారని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. దేవుడి మీద నమ్మకముంటే డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి నవగ్రహశాంతి హోమం నిర్వహించారు.

పాదయాత్రలో జనసేన నాయకులు

దోషుల్ని శిక్షించాలి

కొడవలూరు, న్యూస్‌టుడే: పవిత్రమైన తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపిన దోషుల్ని కఠినంగా శిక్షించాలని తెదేపా మండలపార్టీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ దేవాలయాలకు వెళ్లాలంటే జగన్ ఎప్పటి నుంచో నిరాసక్తత ప్రదర్శించేవారన్నారు. దేవుడిపై నమ్మకం లేక డిక్లరేషన్ ఇవ్వలేదని ఆరోపించారు.

కాలువలిలా.. మురుగుపారేదెలా..?

కొడవలూరు గ్రామపంచాయతీలోని పీర్లచావిడి వద్ద మురుగు కాలువలు పూడికతో నిండిపోగా పలుచోట్ల పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. దీంతో ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థ జలాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. దోమలకు ఆవాసాలుగా మారాయి. అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిధులు విడుదలయితే కాలువలను నిర్మిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కొడవలూరు

గిజిగాడి గూడు.. అదిరింది చూడు

కోలగట్ల గ్రామంలో పెన్నానది సమీపంలో మాగాణి భూమిలో ఎత్తయిన తాటి చెట్టు ఆకులకు గిజిగాళ్లు తమ గూళ్లను సురక్షితంగా, అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకున్నాయి. అటుగా వెళ్లే చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

– న్యూస్‌టుడే, సంగం

వ్యర్థాలకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

మండల పరిధిలోని రేవూరు ఎస్సీ కాలనీ వద్ద సోమశిల-ఆత్మకూరు ప్రధాన రహదారి పక్కనే వ్యర్థాలను పడేస్తున్నారు. పక్కనే డంపింగ్ యార్డు ఉన్న రోడ్డపై వేస్తూ.. తరచుగా చెత్తకు నిప్పుంటిస్తున్నారు. పొగ వస్తుండటంతో వాహనదారులు, స్థానికులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ రమేష్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

గుంతల దారి.. జాగ్రత్త మరి..!

మండలంలోని నార్తురాజుపాళెం నుంచి కొడవలూరుకు వెళ్లే మార్గంలో రైల్వేగేటు దాటిన తర్వాత రోడ్డు దారుణంగా దెబ్బతింది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతలు ఏర్పడడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వర్షాకాలంలో పరిస్థితి తీవ్రంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ర.భ శాఖ డీఈ వేణుగోపాల్ మాట్లాడుతూ మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొడవలూరు

జనజాగృతి జాషువా

సామాజిక అసమానతలు, అంటరానితనంపై అక్షర ప్రవాహంలో అలుపెరగని పోరాటం చేసిన గుర్రం జాషువా అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సమరసత వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు మోవిడి శ్రీనివాసులు అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపంచాయతీలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జాషువా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్య పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సమరసత జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, సభ్యులు రమణయ్య, నరసింహమూర్తి, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

కాలుష్యం కాటు.. కాలువకు చేటు

న్యూస్‌టుడే, సంగం

మురుగుతో నిండిన దువ్వూరు కాలువ

దువ్వూరు కాలువ మానవ తప్పిదాలతో కాలుష్య కోరల్లో చిక్కుకుంటుంది. ఇష్టానుసారం చెత్త, వ్యర్థాలను పడేస్తుండడంతో మురుగు కాలువను తలపిస్తోంది. ఈ కాలువ ద్వారా పదివేల ఎకరాలకు సాగునీరు, పది గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. సంగం బస్టాండు వద్ద కాలువ ప్రధాన రెగ్యులేటరు ఉంది. స్థానిక బస్టాండు కూడలిలోని వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు, చేపలు అమ్మేవారు వ్యర్థాలను భారీగా కాలువలోకి వేస్తున్నారు. ఫలితంగా స్వచ్ఛమైన నీటిని తీసుకువెళ్లాల్సిన కాలువ మురికి కూపంగా మారింది. అటుగా రాకపోకలు చేసేవారు ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి దాపరించింది. జలవనరుల శాఖ కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఏఈ బీవీ కృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా బాధ్యులను గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. కాలువలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా సురేష్

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు మండల సీపీఎం కార్యదర్శిగా తలారి సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. విడవలూరులో సీపీఎం మండల మహాసభ మడపర్తి అంకయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు జొన్నలగడ్డ వెంకమరాజు, కైలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనాలి

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: మహిళలు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపంచాయతీలో ఓ కల్యాణమండపంలో యూటీఎఫ్ నెల్లూరుశాఖ ఆధ్వర్యంలో మహిళాసదస్సు ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు 33 శాతం ఉద్యోగ రిజర్వేషన్లు సాధించుకోవడం మూలంగా నేడు ఉద్యోగాల్లో 50శాతం వరకూ మహిళలే ఉన్నారన్నారు. మూడ నమ్మకాలను పారదోలాలన్నారు. ఐద్వా, యూటీఎఫ్ నాయకులు సుబాషిణి, నవకోటేశ్వరావు, శ్రీదేవి, శేషులు, చలపతిశర్మ, నాగిరెడ్డి, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షల నేపథ్యంలో దాడి

మనుబోలు, న్యూస్‌టుడే: పాతకక్షల నేపథ్యంలో నెల్లూరుకు చెందిన కొందరు యువకులు మారణాయుధాలతో దాడికి యత్నించిన ఘటన మండలంలోని బద్దెవోలు ఎస్సీకాలనీలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాలమేరకు కాలనీకి చెందిన రెండు వర్గాలకు పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు నెల్లూరుకు చెందిన యువకులను పిలిపించారు. కారులో మారణాయుధాలతో కాలనీకి చేరుకుని వ్యతిరేక వర్గంపై బెదిరింపులకు పాల్పడి ఇద్దరు మహిళలను గాయపరిచారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనాస్థలికి చేరుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్సై రాకేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

మనుబోలు: ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని వీరంపల్లి పంచాయతీ కొండుపాలెంకు చెందిన జిలానీ తిరుపతి జిల్లా కోట మండలం గూడలి నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నారు. ఈ క్రమంలో మనుబోలు సమీపంలోని జాతీయ రహదారిపై పోలీసులు ట్రాక్టర్ ఆపి తనిఖీ చేశారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

బస్సు డ్రైవర్ అప్రమత్తత

మర్రిపాడు: మండలంలోని నందవరం విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో ఉదయగిరి-నెల్లూరు రహదారిపై ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టింది. ఉదయగిరి నుంచి బస్సు. వైన్నై వెళుతుండగా రామానాయుడుపల్లికి వెళుతున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ అప్రమత్తతతో బస్సును పక్కకు తప్పించడంతో పెనుప్రమాదం తప్పింది.

అనంతసాగరంలో ముగిసిన గంధమహోత్సవం

అనంతసాగరం, న్యూస్‌టుడే: అనంతసాగరంలోని హజరత్ సయ్యద్ షా మష్‌కూర్ అలిషా ఖాదరి దర్గాలో 14వ గంధమహోత్సవము ఆదివారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. దర్గా పీఠాధిపతులైన సాహేబ్ బిఖ్ష, అలిషా ఖాదరి సాహేబ్‌లు దర్గాలో తహలీల్ ఫాతేహా నిర్వహించారు. అనంతరం దువా ఏర్పాటు చేశారు. దర్గా ఛైర్మన్ మీరన్, భక్తులు, శిష్యులు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగ తెగి గేదెలు మృతి

చేజర్ల: మండలంలో శనివారం రాత్రి కురిసిన వర్షాలకు విద్యుత్తు తీగ తెగిపడి మడపల్లికి చెందిన ఈగా వెంకటేశ్వర్లు చెందిన రెండు గేదెలు మృత్యువాతపడ్డాయి. బాధిత రైతు నుంచి సమాచారం అందుకొన్న ట్రాన్స్‌కో సిబ్బంది తీగలను తొలగించారు.

ఆర్థికసాయం అందజేత

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: అమ్మవారితోపు ప్రభుత్వ పాఠశాలలో కాపలదారుడిగా పనిచేస్తున్న వ్యక్తి మృతిచెందడంతో బుచ్చిరెడ్డిపాళెం యూటీఎఫ్ శాఖ నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు రూ.72వేల నగదు ఆదివారం అందజేశారు. నాయకులు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

సంగం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతిచెందిన సంఘటన సంగం సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు విడవలూరు మండలం అన్నారెడ్డిపాళెంకి చెందిన కె.నరసింహారావు(24) ఏఎస్‌పేటలో జరిగే గంధ మహోత్సవానికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా సంగం- కలిగిరి రహదారిలో ప్రమాదకరమైన మలుపు వద్ద ఎదురుగా వస్తోన్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో నరసింహారావు అక్కడికక్కడే మృతి చెందారు. గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన ఉపాధి నిమిత్తం అన్నారెడ్డిపాళెంకు 15 ఏళ్ల క్రితం వచ్చి, వరి కోత యంత్రం ఆపరేటరుగా పని చేస్తున్నారు. సంగం పోలీసులతో పాటు, ఆత్మకూరు డిపో మేనేజరు కరీమున్నీసా ప్రమాదస్థలికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

వెలుగులోకి మరో సైబర్ మోసం

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయి మండల పరిధిలో మరో సైబర్ మోసం ఆదివారం వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు మండలంలోని ఉయ్యాలపల్లి సచివాలయంలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న వెంకటరమణమ్మ చరవాణికి ఈనెల25న సిమ్ కార్డు యాక్టివేషన్ అయ్యిందని, 'ప్రొఫైల్ అన్ చేయాలంటూ మెసేజ్ వచ్చింది. అన్ బటన్‌పై నొక్కగానే సిమ్ బ్లాక్ అయింది. రెండు రోజులు తరువాత పొదలకూరు వెళ్లి అదే నంబర్‌పై కొత్త సిమ్‌కార్డు తెచ్చుకున్నారు. ఆ తరువాత అకౌంట్‌లో బ్యాలెన్స్‌ను చూసుకోవడంతో ఖాతాలో ఉన్న రూ.35వేలు నగదు మాయమైనట్లు గుర్తించి బ్యాంక్‌కు వెళ్లి ఖాతాను బ్లాక్ చేయించారు. అనంతరం సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళా ఉద్యోగి సెల్ నంబర్ నుంచి ఆమె ప్రమేయం లేకుండానే చాలామందికి ఇలాంటి మేసేజ్‌లు వెళ్లడం గమనార్హం. అదే క్రమంలో మండలంలో మరో ఏఎన్ఎం సిమ్ బ్లాక్ అవ్వగా. . ఆమె ఖాతాలో తక్కువ మొత్తంలో నగదు పోయినట్లు సమాచారం.

వెంకటగిరి నియోజకవర్గ సమాచారం

ఘాట్ రోడ్డులో ప్రమాదం

యంత్రం సాయంతో లారీని తొలగిస్తున్న సిబ్బంది

రాపూరు: రాపూరు-చిట్వేలి ఘాట్ రోడ్డులో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది.ఎస్సై వెంకటరాజేశ్ వివరాలమేరకు నెల్లూరు- ఉమ్మడి కడప జిల్లా సరిహద్దు ప్రాంత సమీపంలో చిట్వేలి నుంచి రాపూరు వైపు వస్తున్న లారీ.. చిట్వేలి వైపు వెళుతున్న మినీ లారీ.. ఘాట్‌రోడ్డులో ఢీకొన్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. డ్రైవర్లిద్దరికీ స్వల్పగాయాలయ్యాయి. జేసీబీ యంత్రం సాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న లారీలను తొలగించారు.

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలి

రాపూరు, న్యూస్‌టుడే: కుల వ్యవస్థకు వ్యతిరేకంగా చేపట్టే పోరాటాలకు అందరూ సిద్ధం కావాలని వక్తలు పిలుపు నిచ్చారు. మండలంలోని గిలకపాడులో కుల నిర్మూలనపై జిల్లా సీపీఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డీపీ పోలయ్య మాట్లాడారు. అఖిల భారత వైతుకూలీ సంఘ కార్యదర్శి అంకయ్య, రమణ రాజు, కృష్ణయ్య, రత్నమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

దేవరవేమూరులో అక్కమ్మతల్లికి పొంగళ్లు

సైదాపురం : మండలంలోని దేవరవేమూరు గ్రామంలో ఆదివారం అక్కమ్మతల్లికి సామూహిక పొంగళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. తప్పెట్లు, మేళతాళాలతో గ్రామంలోని మహిళలు ఆలయానికి చేరుకుని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో ప్రత్యేక సందడి నెలకొంది.

అంతరాయాలతో అవస్థలు..!

ఇటీవల సత్రం సెంటర్ సమీపంలో విద్యుదాఘాతంతో స్తంభంపైనే చెలరేగిన మంటలు

న్యూస్‌టుడే, ఆత్మకూరు

డివిజన్ :	ఆత్మకూరు
సబ్ స్టేషన్‌లు	37
11కేవీ లైన్లు	116
త్రిఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు	4828
సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు	2179

ఆత్మకూరు డివిజన్ పరిధిలో గాలి వీచినా.. చినుకు పడినా.. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు తప్పడం లేదు. తరచుగా ఇదే పరిస్థితి ఉండడంతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. డివిజన్ పరిధిలో ఆత్మకూరు పట్టణం, తొమ్మిది మండలాలు ఉన్నాయి. చిన్నపాటి సమస్య వచ్చినా.. సిబ్బంది కొరతతోగంటల సమయం పడుతుంది.

కాలం చెల్లిన విద్యుత్తు లైన్లతో..: ఆత్మకూరు పట్టణంలో దశాబ్దాల క్రితం వేసిన విద్యుత్తు లైన్లు కావడంతో కాలం చెల్లాయి. దాంతో తెగి కింద పడుతున్నాయి. ఇటీవల పేరారెడ్డిపల్లి బీసీ కాలనీలో లైను తెగిపోవడంతో ఆత్మకూరు పుర పరిధిలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిబ్బంది గంటల పాటు శ్రమించి పునరుద్ధరించాల్సి వచ్చింది. ఇటీవల కురిసిన వర్షానికి సత్రం సెంటర్ సమీపంలో విద్యుదాఘాతం ఏర్పడడంతో స్తంభంపైనే మంటలు చెలరేగాయి. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు పరుగులు తీయాల్సిన పరిస్థితి వచ్చింది. ఉదయగిరి సబ్‌డివిజన్ పరిధిలో ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల్లో గాలితోలినా చెట్ల కొమ్మలు తీగలను తగడంతో లైన్లు ట్రిప్ అవుతున్నాయి.

ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం ఉన్నతపాఠశాల ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చెట్లు పెరిగి తీగలు అల్లుకోవడంతో తరచుగా అంతరాయం ఏర్పడుతుంది. పాఠశాలలో తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అనంతసాగరం, మర్రిపాడు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కరటంపాడు, రాజవోలు, అనుమసముద్రంపేట, వాసిలి ఫీడర్ల పరిధిలో పిచ్చి మొక్కల తీగలు అల్లుకుపోయి సమస్య సృష్టిస్తున్నాయి.

అప్పారావుపాళెంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకున్న చెట్ల తీగలు

సమస్య పరిష్కరిస్తాం

– శ్రీనివాసులు, డీఈఈ, ఆత్మకూరు ఏపీఎస్పీడీసీఎల్

విద్యుత్తు లైన్లను తగిలే చెట్ల కొమ్మలను తొలగిస్తాం. ప్రతి నెలా వీటిని తొలగించి అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. సిబ్బంది సమస్య ఉన్నా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తాం.

కంటైనర్ తాళాలు పగులగొట్టి సామగ్రి చోరీ

వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్‌టీం అధికారులు

మనుబోలు, న్యూస్‌టుడే: ఆగి ఉన్న కంటైనర్ తాళాలు పగులగొట్టి ఎలక్ట్రికల్ సామగ్రిని చోరీ చేసిన ఘటన కొండూరుసత్రం వద్ద జాతీయ రహదారి పక్కన బస్టాండ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టుకు చెందిన కంటైనర్ కంప్యూటర్లు, మానిటర్లు, దుస్తులు ఇతర ఎలక్ట్రికల్ వస్తువులతో చెన్నై నుంచి విజయవాడకు వెళుతుంది. ఈ క్రమంలో డ్రైవర్ నాగరాజు కొండూరుసత్రం వద్ద వాహనాన్ని ఆపి నిద్రలోకి జారుకున్నారు. అనంతరం టోల్‌ప్లాజా సమీపం వరకు వెళ్లారు. అనుమానం వచ్చి పరిశీలించగా తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. వస్తువులు చోరీ కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.లక్ష విలువైన కంప్యూటర్ మానిటర్లు చోరీ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ రాంబాబు, ఎస్సై రాకేశ్ కంటైనర్‌ను పరిశీలించారు. క్లూస్‌టీం అధికారులు వేలిముద్రలు సేకరించారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగ నిర్వహణలో 39 సంలిలు ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలందించి, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి, ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, జాతీయ స్థాయి అవార్డు సాధించి, అందరి మన్ననలు పొందిన మా ఉన్నతికి కారకులైన మా నాన్న గారు
శ్రీ చింతల ఈశ్వరరెడ్డి గారు
నేడు తేది 30-09-2024పై పదవీ విరమణ చేయుచున్న సంద

చినుకు రాలింది.. అగ్నిశిఖాలు విరబూశాయి

వర్షపు జల్లులు కురిసి వాతావరణం చల్లగా మారడంతో చేజర్ల మండలంలోని పంట పొలాలు, అటవీ భూముల్లో అగ్నిశిఖ పుష్పాలు విరబూసి కనువిందు చేస్తున్నాయి. గ్లోరియాసా శాస్త్రీయనామం కలిగిన వీటిని స్థానికంగా నాగేటి గడ్డలు, అగ్నిపూలుగా పిలుస్తారు. ఇతర దేశాల్లో ఫైర్‌లిల్లీ, గ్లోరిలిల్లీగా పిలుస్తారు. నేరుగా తీసుకుంటే విషపూరితమైన.. ఈ మొక్క వేర్లు, కాండాన్ని ఔషధాలకు వినియోగిస్తారు. **- న్యూస్‌టుడే, చేజర్ల**

జీవజలం వృథా.. జనానికి వ్యధ

పట్టణంలోని శివాలయం నుంచి మార్కెట్ కూడలికి వెళ్లే గుండంకట్ట రోడ్డు వెంబడి రామతీర్థం తాగునీటి పైపులైన్ లీకై నీరు వృథాగా రోడ్డుపై పారుతోంది. నాలుగు రోజుల నుంచి ఈ పరిస్థితి ఉన్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు.

మున్సిపల్ ఏఈ జి.లోకేశ్ మాట్లాడుతూ పైపులైన్‌కు మరమ్మతులు చేస్తామన్నారు. **-న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

అన్నదాతకు అందుబాటులోకి వచ్చేదెప్పుడో?

గత ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణానికి నిధులు కేటాయించింది. గుత్తేదారు సకాలంలో భవన నిర్మించకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ప్రస్తుత ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలుగా రూపకల్పన చేసింది. ఇప్పటికైనా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నదాతలు కోరారు. ఈ విషయమై పీఆర్ ఏఈ గోపీచంద్‌రెడ్డి మాట్లాడుతూ నిధులు కేటాయించిన వెంటనే పనులు పూర్తి చేయిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, వలేటివారిపాలెం, కందుకూరు**

కనుక్కోవాలంటే కష్టమే!

నెల్లూరు నగరంలోని ముత్యాలపాళెం రామలింగాపురం నెల్లూరు-3 తపాలా కార్యాలయం ఇది. గుర్తించేందుకు అవసరమైన బోర్డు సైతం లేదు. రామలింగాపురం అండర్ బ్రిడ్జికి అర కిలోమీటరు దూరంలో ఉన్న కార్యాలయాన్ని కనుక్కొని చేరుకోవడం కొత్తవారికి గగనమే అవుతోంది. సులభంగా చేరుకునేలా సూచికలు, కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నెల్లూరు(రంగనాయకులపేట)

గ్రాట్యుటీలో మాయాజాలం

- ట్రెజరీ వింత పోకడ
- నష్టపోతున్న ఆర్టీసీ ఉద్యోగులు

కావలి, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో 2019-20వ ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్రంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. దీన్ని ప్రజా రవాణా శాఖ (పీటీడీ)గా మార్చారు. విధివిధానాల్లో మార్పులు జరిగాయి. వీటి కారణంగా సిబ్బంది ఆర్థికంగా నష్టపోతున్నారు.

కొందరికి భారీగా.. మరికొందరికి అరకొరగా

ఆర్టీసీలో ఉద్యోగి పదవీ విరమణ చేసేటప్పుడు సీలింగ్ లేకుండా గ్రాట్యుటీలో కోత విధించారు. పీటీడీలో మాత్రం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే రూ.16 లక్షల వరకే ఇస్తామని ఆంక్షలు విధించారని ఇన్నాళ్లు ట్రెజరీ అధికారులు చెప్పారు. ఈనిబంధన ముసుగులో ట్రెజరీ శాఖ అక్రమాలకు పాల్పడుతోంది. తమను సంతృప్తి పరిచిన వారికి సీలింగ్ ఆంక్షల్లో వెసులుబాటు కల్పిస్తున్నారు. ప్రధానంగా పీటీడీ ఉన్నతాధికారులు పాత విధానంలో లబ్ధి పొందుతున్నారు. గత నెలాఖరులో పదవీ విరమణ పొందిన ఓ ఉన్నతాధికారి రూ.45 లక్షల వరకు తీసుకోవడం వివాదాస్పదమైంది. ఈ విషయం కార్మికులకు తెలియడంతో ట్రెజరీ అధికారులను నిలదీస్తున్నారు.

ఆర్టీసీ లెక్కలో పొందితే..

ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులు ఎవరైనా పదవీ విరమణ పొందగానే పెద్దమొత్తంలో గ్రాట్యుటీ వచ్చినా అదే మొత్తాన్ని ప్రతి నెలా పింఛన్ చెల్లింపుల్లో దామాషాగా మినహాయించుకుంటారు. ఆర్టీసీ ఉద్యోగి తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి ప్రయోజనం ఉండడంతో ఆర్టీసీ లెక్కలో పదవీ విరమణ పొందే వారిని తెరవెనుక తాయిలాల కోసం ట్రెజరీ అధికారులు ఒత్తిళ్లు చేస్తున్నారు. ఆర్టీసీ పీటీడీగా మారిన అనంతరం జిల్లా పరిధిలో సుమారు 200 మంది, రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల మంది కార్మికులు పదవీ విరమణ పొందారు. సీలింగ్‌తో నష్టపోయామని వీరు అంటున్నారు.

అందరికీ ఇస్తాం

ఆర్టీసీ కార్మికులకు సీలింగ్ అమలు విషయంలో కొన్ని జిల్లాల్లో విభేదాలు నెలకొన్నాయి. జీవోల అమలులో కొంత తికమక నెలకొంది. మాకు అర్థం కానందున కార్మికులకు అలా ఇవ్వాల్సి వచ్చింది. తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చు. సీలింగ్ లేకుండానే గ్రాట్యుటీ మొత్తాన్ని ఇస్తాం.

– గంగాధ్రి, జిల్లా ఖజానా అధికారి, నెల్లూరు

'వైకాపా నాయకుల తీరు గర్హనీయం'

నెల్లూరు (బృందావనం) : మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష విమర్శించారు. ఆదివారం నగరంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో 'గోవు గోష వినుగోవిందా' అంటూ కల్తీ నెయ్యిపై నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా దేవాలయంలో గోవులకు పూజ చేశారు. కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సురేశ్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సురేంద్రనాథ్‌రెడ్డి, అంజనేయరెడ్డి, సురేంద్రరెడ్డి, శ్రీనివాస్, రమేశ్, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నేపాల్ వాసి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొనడంతో నేపాల్ వాసి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. నేపాల్‌కు చెందిన దినేష్ భట్(27) రెండు నెలలుగా గొలగమూడిలోని ఎస్ఎస్ బిర్యానీ సెంటరులో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నారు. అప్పుడప్పుడు నెల్లూరుకు వచ్చి లీలామహల్ సెంటరులోని ఫాస్ట్‌ఫుడ్ సెంటరులో పనిచేసి వెళ్లేవారు. ఈ క్రమంలో శనివారం రాత్రి దినేష్ భట్ నెల్లూరులో పనిముగించుకుని అర్ధరాత్రి గొలగమూడికి బయల్దేరారు. కనుపర్తిపాడు క్రాస్‌రోడ్డు వద్ద చెన్నై వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న సౌత్ ట్రాఫిక్ ఎస్సై కిశోర్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు నేపాల్ నుంచి రావల్సి ఉంది.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుల అరెస్టు

కోవూరు: ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఆ మేరకు ఎస్సై రంగనాథ్‌గౌడ్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని చిన్నపడుగుపాడు బండారుమాన్యం కాలనీకి చెందిన కండె రవి, సత్యవేడునగర్‌కు చెందిన సయ్యద్ రఫీ తమ ఇంటి ముందు పెట్టిన ద్విచక్రవాహనాలు చోరీకి గురైనట్లు ఇటీవల ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో పోతిరెడ్డిపాళెం వద్ద పాత ఎంప్లాయీస్ కాలనీలో దర్యాప్తు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని పట్టుకుని విచారించారు. కోవూరులోని శాంతినగర్‌కు చెందిన గందంశెట్టి రవీంద్ర, పెళ్లకూరుకాలనీకి చెందిన షేక్.కరీముల్లా, కడింబుడి నాగరాజులను నిందితులుగా తేల్చారు. వీరి వద్ద నుంచి కోవూరు, నెల్లూరు చిన్నబజారు, నెల్లూరు రూరల్, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు నవాబుపేట, ముత్తుకూరు, శ్రీకాళహస్తి, చిల్లకూరు, డక్కిలి పోలీస్టేషన్‌ల పరిధిలో చోరీకి పాల్పడిన 15 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని ర.భ. సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఒకే ప్యానెల్ నామినేషన్లు వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా పి.మునెయ్య(తెలుగుగంగ ప్రాజెక్టు), కార్యదర్శిగా కె.కుమార్(ర.భ.) ఎన్నికైనట్లు

కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

వివరించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.విజయ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా జీవీఎస్ రవికుమార్, ఫైనాన్స్ సెక్రటరీగా మధుసూదన్, ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నాగప్రసాద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పి.రవికుమార్, పరిశీలకులుగా ఏపీ ఆర్‌డీఈఏ జిల్లా అధ్యక్షుడు మునావర్ వ్యవహరించారు.

ఎస్ఈఐఎల్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సంస్థకు రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కాయి. ఆదివారం లఖ్‌నవూలో ఆసియన్ హౌస్ కీపర్స్ అసోషియేషన్, క్లీన్ ఇండియా జర్నల్ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ హౌస్ కీపర్స్ సమ్మిట్-2024లో 'బెస్ట్ హౌస్ కీపింగ్ ప్రాక్టీసెస్' (పరిశ్రమల విభాగం)లో ప్రథమ అవార్డు, చెన్నైలో జరిగిన ఐఎన్ఎఫ్ హెచ్ ఆర్‌ఏ అవార్డ్స్ 2024లో 'ఎక్సలెన్స్ ఇన్ హెల్త్‌స్టై వర్క్‌ప్లేస్' విభాగంలో బంగారు అవార్డును అందుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ వార్డులను అడ్మినిస్ట్రేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ అల్తాఫ్, సీనియర్ మేనేజర్ పొడుగు నాగేశ్వరరావులు అందుకున్నారు. సంస్థ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ... మెరుగైన హౌస్‌కీపింగ్ పద్ధతులు, ఆరోగ్యకరమైన పని ప్రదేశాల విభాగాల్లో అవార్డులు దక్కటం గౌరవంగా భావిస్తున్నామన్నారు.

అవార్డు అందుకుంటున్న సంస్థ ప్రతినిధులు

గురుకుల విద్యార్థినులు.. చపాతీల తయారీపై విమర్శలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో ఉదయం అల్పాహారాన్ని విద్యార్థినులతో చేయించడంపై స్థానికంగా విమర్శలకు తావిచ్చింది. ఆదివారం మెనూలో భాగంగా చపాతీలు పెట్టారు. పాఠశాలలో 463మంది విద్యార్థినులు ఉండగా వంటచేసేందుకు నలుగురు సిబ్బంది ఉన్నారు. వీరందరికీ సకాలంలో చపాతీ అందించడం కష్టమవుతుండడంతో కొంతమంది విద్యార్థినులు సాయం తీసుకున్నారు. దీంతో స్థానికంగా విమర్శలు వచ్చాయి. చిన్నారులతో ఇలా పనిచేయించడమేంటని పలువురు ఆక్షేపించారు. దీనిపై ప్రిన్సిపల్ కామేశ్వరి మాట్లాడుతూ.. చపాతీలు త్వరగా చేసేందుకు 80మంది వరకు విద్యార్థినులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు. ఎప్పటినుంచో ఇలానే చేస్తున్నారని తెలిపారు.

బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు

నెల్లూరు(నేర విభాగం) : బాణసంచా అక్రమ నిల్వలపై నవాబుపేట పోలీసుల దాడులు చేసి కేసు నమోదు చేశారు. నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో రాజా ఇంటి మిద్దెపై టపాసులను అక్రమంగా నిల్వ చేశారు. ఈ సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా తన సిబ్బందితో కలిసి దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు.

టపాసులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఆనందం.. హృదయం.. సంతృప్తికరం

నారాయణ ఆసుపత్రి కార్డియాలజీ వైద్యుడిని సన్మానిస్తున్న జేసీఏ సభ్యులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంలోని పలు ఆసుపత్రుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి గుండె వ్యాధి నిపుణులు సీఎస్ శ్రీనివాసరాజు, సీనియర్ కార్డియాలజిస్ట్ డి.సాహెబ్‌పీర్ పాల్గొన్నారు. ❖ అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కేవీఆర్ సర్కిల్ నుంచి పోలీసు కవాతు మైదానం వరకు వైద్యులు, సిబ్బంది వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ కృష్ణకాంత్ జెండా ఊపి ప్రారంభించారు. అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిత్రా భక్తవత్సలరెడ్డి పాల్గొన్నారు. గుండె వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసు సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ❖ నారాయణ హాస్పిటల్స్‌లో కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో స్థానిక జేసీ భవన్‌లో జేసీఏ సభ్యులకు గుండె వ్యాధులపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డివైన్ స్పెషలిస్ట్ డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడారు. కార్డియాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కె.తిలక్‌కుమార్‌రెడ్డి, జేసీఏ రీజనల్ ఛైర్మన్ చలువాది శరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వాకర్లకు వైద్య పరీక్షలు

నెల్లూరు(క్రీడా విభాగం) : వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్, ఎనెల్ ఆసుపత్రి సంయుక్తంగా ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వాకర్లకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, ఎకో పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు కులారి నాగేంద్ర మాట్లాడుతూ హృదయానికి సంబంధించి ప్రతిఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలన్నారు. కుంకాల నాగేంద్ర, వాకర్స్ అసోసియేషన్ డాసరి అనంత రామారావు, కార్యదర్శి గుర్రం వెంకట సురేంద్రబాబు, కోశాధికారి అరిగెల సాయిరామ్, మాజీ అధ్యక్షులు వేలూరు రంగారావు, కనకట్ల రఘురామ్ ముదిరాజ్, బాసం శేషగిరిరావు పాల్గొన్నారు.

వాడీవేడిగా సమావేశం

నెల్లూరుగ్రామీణం : నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం కొత్తూరు- అంబాపురం శాలివాహన సంక్షేమ భవనంలో ఆదివారం కుమ్మరుల ఆత్మీయ సమావేశం వాడీవేడిగా జరిగింది. కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని కొందరు సభ్యులు ఆరోపించారు. దీంతో కమిటీలో ఉన్న కొందరు సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగి.. గందరగోళ పరిస్థితి నెలకొంది. పోలీసులు ఎటువంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుత కమిటీని రద్దు చేసినట్లు, వచ్చే నెల 20న నూతన కమిటీ ఎన్నికకు సమావేశం జరుగుతుందని సభ్యులు తెలిపారు.

సిబ్బంది సహకారంతో అభివృద్ధి

నెల్లూరు(బృందావనం) : సిబ్బంది సహకారంతోనే అటవీశాఖను అభివృద్ధి బాటలో నడపగలిగానని డీఎఫ్‌వోగా పనిచేస్తూ అనంతపురానికి బదిలీపై వెళ్తున్న బి.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం నగర వనంలో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో వీడ్కోలు, అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు రేంజర్లు, డీఆర్వోలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ అధికారులు ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో ధర్మరాజు, ఏపీ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పిచ్చిరెడ్డి, రేంజర్లు మాల్యాద్రి, రవీంద్రబాబు, శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న సామాజికఅటవీ విభాగం అధికారి శ్రీనివాసరెడ్డిని జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు.

డీఎఫ్‌వో చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న రేంజర్లు మాల్యాద్రి, రవీంద్రబాబు, శేఖర్.. పక్కన ఇన్‌ఛార్జి డీఎఫ్‌వో ధర్మరాజు

సరదాగా సముద్రానికి వెళ్లొస్తూ ప్రమాదం

- ఆటోని ఢీకొన్న ట్రాక్టరు
- తెగిపోయిన బాలుడి కాలు

గుడ్లూరు, న్యూస్‌టుడే

మిత్రులతో కలసి సరదాగా సముద్ర స్నానానికి వెళ్లారు. ఆనందంగా గడిపారు. తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈఘటనలో ఓబాలుడి కాలు తెగిపడింది. ఇది శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరులో ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడవిరాజుపాలేనికి చెందిన ఫ్లీటరు, శారమ్మ దంపతుల కుమారుడు అశోక్ చక్రవర్తితో పాటు మరో అయిదుగురు యువకులు సముద్ర స్నానానికి వెళ్లారు. అందరూ కలసి సంతోషంగా గడిపారు. సాయంత్రం ఆటోలో ఇంటికి వస్తున్నారు. గుడ్లూరులోని అడవిరాజుపాలెం మార్గంలోకి వెళ్లాక ఎమ్మెస్సార్ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టరు ఢీకొట్టడంతో బోల్తా పడింది. చోదకుడి పక్కన కూర్చున్న అశోక్ చక్రవర్తి అనే బాలుడికి ట్రాక్టరు వెనుక అమర్చిన ఇనుప దుక్కి అడ్డ తగలడంతో కాలు తెగి పడింది. 108 వాహనంలో బాలుడితో కాలును కందుకూరు ఆసుపత్రికి అక్కడి నుంచి ఒంగోలుకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు.

స్పందించిన అధికారులు.. సమస్యలు పరిష్కారం

నెల్లూరు(టౌన్) : నెల్లూరు-జొన్నవాడ రోడ్డులోని ఇరుగాళమ్మసంఘంలో సమస్యలు తిష్ఠ వేశాయి. చినుకు పడితే ఈ ప్రాంతం అధ్వానంగా తయారవుతోంది. కాలువలు పూడికతో నిండిపోవడంతో నీరంతా రోడ్డుపై చేరి రోజుల తరబడి నిల్వ ఉంటుంది. దీనిపై 'ఈనాడు'లో ఆదివారం 'పేదలంటే చిన్నచూపే' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించి నగరపాలక సంస్థ అధికారులు రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించారు.

కాలువ శుభ్రం

నెల్లూరు(ఫత్తేఖాన్‌పేట) : 17వ డివిజన్ ఆకుతోటలో సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీల గోడలు ధ్వంసమై మురుగునీరు వెళ్లే దారి లేక నిల్వ ఉంటోంది. దీనిపై 'ఈనాడు'లో వసతులు మరిచిన అధికారులు శీర్షికన చిత్రం ప్రచురితమైంది. స్పందించి నగరపాలక సంస్థ అధికారులు.. కాలువలో ఉన్న పిచ్చిమొక్కలు తొలగించారు. పూడికను తీసి మురుగునీరు పారుదలకు ఆటంకం లేకుండా చేశారు.

రైలు కిందపడి వృద్ధురాలి ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం) : గూడ్స్ రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మృతురాలికి సుమారు 50 నుంచి 55 ఏళ్లలోపు వయస్సు ఉంటుంది. నలుపురంగు టీషర్ట్, పసుపురంగు ప్యాంటు ధరించి ఉన్నారు. రైల్వే ఎస్సై జి.మాలకొండయ్య ఘటనాస్థలంలో పరిశీలించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వైకాపా నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

బిట్రగుంట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై బోగోలు మండల వైకాపా నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారని..చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌డీఏ నాయకులు ఆదివారం బిట్రగుంట ఎస్సై భోజ్యానాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఆధారాలు కూడా ఇచ్చారు. కావలి సీఐ పాపారావు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ నాయకులు ఎం.నాగేశ్వరరావు, సీహెచ్ వెంకటేశ్వర్లు (తెదేపా), వెంకటేష్ (జనసేన), ఎన్.శ్రీనివాసులు (భాజపా) మాట్లాడుతూ శనివారం బోగోలులో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎం.వీరరఘు, యు.మాచర్ల తదితరులు రాష్ట్ర వ్యంగ్య ప్రసంగాలు, అనుచిత వ్యాఖ్యలు ఉపయోగించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తెదేపా నాయకుల నుంచి ఫిర్యాదు అందుకుంటున్న ఎస్సై భోజ్యానాయక్

EENADU eClassifieds

REAL ESTATE

FLAT FOR SALE

1585 Sqft 3BHK North East Corner with full wood work, Flat 310 for Sale, Rohita Paradise B-Block, next to Girls Polytechnic, NLR. ✆ 73869 13216

1585 Sqft 3 BHK North East Corner with full wood work, Flat 310 for sale. Rohita Paradise B Block, next to girls polytechnic, opp. to Bollineni hospital. ✆ 73869 13216

COMMERCIAL

For Rent: మాగుంట లేఆవుట్ లెక్చరర్స్ కాలనీ, 4వ వీధిలో 20x28 Sft గల కమర్షియల్ Space అద్దెకు ఇవ్వబడును. ✆ 94402 77361

JOBS

We are hiring! Immediate Joining Nellore Reputed Jewellery Showroom Jain Gold. Hardworking candidates with at least 2 to 3 Yrs Exp & Must Computer Knowledge in the Jewellery field. Sales Executives M/F, Cashier - F, Water Boy. Attractive Salary. Walk-In-Inerview 10 AM to 12 Noon. Contact: 81250 00171

నెల్లూరు టౌన్ ఏరియాలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి: ✆ 79936 54234 / 8328122133.

DENGROW MAA GARMENTS Musunuru, KAVALI WANTED
మా గార్మెంట్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన
1. టైలరింగ్ సూపర్‌వైజర్స్ - 2
2. టైలర్స్ - 15
3. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ సేల్స్ - 2
ఆకర్షణీయమైన జీతం + ఇన్‌సెంటివ్స్.
ఉచిత వసతి కలదు ☎ 99851 22439, 99620 46751

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను / పెషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటిని వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. ✆ 89776 39662, 89776 39663.

హిమక్రీమ్ ICE CREAM SHOP నందు SHOP పనులు మరియు ఇంటి పనులు చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: రూ. 10,000/-, Auto Charges ఇవ్వబడును. Contact: 78010 34111

నెల్లూరు వేదాయపాళెం నందు ఇంట్లో వాచ్ మెన్ గా పనిచేయుటకు భార్యాభర్తలు మరియు వంట మనిషి కావలెను. సంప్రదించండి. ✆ 98855 28912

వేర్‌హౌస్‌కు సిబ్బంది కావలెను
నెల్లూరులోని ప్రముఖ షాపింగ్ మాల్ వేర్‌హౌస్‌లో పని చేసేందుకు ఆయా రంగాలలో అనుభవం గల సిబ్బంది (యువతీ యువకులు) కావలెను.
❖ అకౌంట్స్ H.R ❖ సిస్టమ్ ఆపరేటర్స్ (సాఫ్ట్‌వేర్ ❖ హార్డ్‌వేర్ ❖ బయోమెట్రిక్ ❖ బార్‌కోడ్) ❖ గోడౌన్ ఇన్‌ఛార్జ్ ❖ మేస్త్రీలు ❖ సెక్యూరిటీ గార్డ్స్ ❖ బార్‌కోడ్ స్టిక్కరింగ్ ❖ ఎలక్ట్రీషియన్స్
ఆసక్తి గలవారు తే. 2-10-2024 బుధవారం ఉ. 10 గం॥ నుంచి సా॥ 5 గం॥లలోగా తమ పూర్తి బయోడేటాతో నేరుగా క్రింది అడ్రస్‌కు హాజరు కాగలరు.
Cont: 91002 98885
పూజ గ్రాండ్ హోటల్, జొన్నలగడ్డ వారి వీధి, Old రాధా థియేటర్, ట్రంకురోడ్, నెల్లూరు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లకు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే. వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్నట్లయితేనే ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

3 నుంచి దసరా ఉత్సవాలు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జొన్నవాడకు వెళ్లే మార్గంలోని కాళేశ్వరస్వామి దేవస్థానంలో అక్టోబరు 3 నుంచి 12 వరకు అమ్మవారి శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని అచల మహర్షి ప్రకటించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూలాపేట బ్రహ్మణవీధి మహాలక్ష్మి అమ్మవారికి వచ్చే నెల 3నుంచి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

హోమం నిర్వహిస్తున్న జనసేన నాయకులు

సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జనసేన కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లికార్జునయాదవ్ అన్నారు. ఆదివారం జొన్నవాడ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుందర రామిరెడ్డి, లాయర్ శ్రీరామ్, గునుకుల కిషోర్, దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్‌ను కలిసిన ఎమ్మెల్యే కాకర్ల

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని ఆయన నివాసంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్‌ను సన్మానించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, నాయకులు.. అబ్దుల్ అజీజ్‌ను అభినందించారు.

ఉపకారికి అపకారం

- పాలాలు సేకరించి.. పరిహారం మరిచి
- రైతుల పరిస్థితి దైన్యం

ఈమె పేరు పసుపులేటి చిన్నమ్మ. కొమ్మరపూడి రైతు. ఆమెకున్న అర ఎకరా పొలాన్ని సాగు చేసుకుని జీవనం సాగిస్తుండేవారు. ఈ పొలాన్ని నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కోసం ప్రభుత్వం తీసుకుంది. నష్టపరిహారం చెల్లించలేదు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. వృద్ధాప్యంలో ఏ పని చేసుకోలేక నరసింహకొండపై దేవస్థానం వద్ద భిక్షాటన చేసుకుంటూ పాట్ట నింపుకుంటున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు (కలెక్టరేట్)

నెల్లూరురూరల్ మండలం కొమ్మరపూడికి చెందిన రైతులు తమ పొలాలకు పరిహారం కోసం గత నాలుగేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాలు, నేతల చుట్టూ తిరుగుతున్నారు. 2020లో అప్పటి వైకాపా ప్రభుత్వం 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం కోసం 122 మంది రైతుల నుంచి 61.56 ఎకరాలు పొలాలను సేకరించింది. 122 మంది రైతుల్లో రెండు విడతలుగా 118 మందికి పరిహారం అందించారు. మిగిలిన నలుగురు రైతులకు అయిదేళ్లుగా పరిహారం అందించలేదు. ఒక్కో రైతుకు రూ. 12,50,000 పరిహారం అందించాల్సి ఉంది. ఆర్డీవోకు అన్ని డాక్యుమెంట్లు సమర్పించినా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసి పరిహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ప్రభుత్వం సేకరించిన కొమ్మరపూడి రైతుల పొలాలు

మేం తెదేపా కార్యకర్తలమని పరిహారం ఆపేశారు

గత ప్రభుత్వంలో తెదేపా కార్యకర్తలమని మాపై ముద్ర వేసి పరిహారం ఇవ్వలేదు. మొదట్లో తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగాం. కూటమి ప్రభుత్వంలోనైనా మాకు పరిహారం అందుతుందని ఆశిస్తున్నాం. ఉన్న అర ఎకరా పొలం ప్రభుత్వం తీసుకోవడంతో కూలీ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. - సిద్ధవరపు అజరత్తమ్మ, రైతు

కాళ్లరిగేలా తిరుగుతున్నా..

- పొట్లూరి ఏడుకొండలు, రైతు

పొలం పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. నా ఫైలు ఆర్డీవో కార్యాలయంలో ఉంది. పేదవాళ్లం. కలెక్టర్ మా మొర ఆలకించి.. పరిహారం అందించి ఆదుకోవాలి.

ఆన్‌లైన్‌లో పేరు చేర్చాలి

- పెట్లూరు చిన వెంకటసుబ్బయ్య, రైతు

నా పేరు మొదట్లో ఆన్‌లైన్‌లో ఉంది. అనంతరం తీసేశారు.ఆన్‌లైన్‌లో నా పేరు చేర్చి పరిహారం అందించాలి. గత పది నెలలుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా.సీఎఫ్ఎంఎస్‌కు నిధులుమంజూరు చేయాలనికోరుకుంటున్నా.



రాళ్లు తేలిన రహదారి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం చిన్నబజారులో నుంచి కొరడావీధిలోకి వెళ్లే రోడ్డు రాళ్లు తేలింది. కొరడావీధి మొదట్లో కల్వర్టు వద్ద అధ్వానంగా ఉండటంతో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మరమ్మతులు చేయిస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదమే

నెల్లూరు నగరంలోని మూలాపేటకు వెళ్లే మార్గంలో సీఏఎం స్కూల్ మలుపులో రోడ్డు ఎత్తుగా నిర్మించారు. మద్రాసు బస్టాండు, పెద్దబజారు వైపు నుంచి వచ్చే వాహనదారులు ఎత్తుగా ఉండే రోడ్డు మీదుగా వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. హఠాత్తుగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. పిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఈ రోడ్డులో పడి గాయపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకుని రోడ్డు ఎత్తు తగ్గించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నెల్లూరు (రంగనాయకులపేట)**

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: బాలాజీనగర్, మసీద్ సెంటర్ ప్రాంతంలో ఏసీ6/ఏ9 స్తంభానికి ఉన్న వీధి దీపంతోపాటు వరుసగా స్తంభాలకు లైట్లు వెలగడం లేదు. **-లక్ష్మీ**

? శివగిరికాలనీ 7వ వీధిలో వీధిదీపాలు వెలగడం లేదు. **-స్థానికులు**

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటుచేస్తాం. **-సూర్యతేజ, కమిషనర్**

? అరవిందనగర్‌లో డ్రైనేజీలు పూడికతో నిండిపోయాయి. **- కామాక్షమ్మ**

✓ డ్రైనేజీలో పూడికలు తీయిస్తాం. **- డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి**

? మాగుంట లేఅవుట్ ఆరో వీధిలో పందుల సమస్య అధికంగా ఉంది. **-నరసింహారెడ్డి**

✓ నగరానికి దూరంగా ఉంచుతాం. **- డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి**

-న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్దాం

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రెడ్లు అన్నిరంగాల్లో ముందుండాలని ఇస్రో శాస్త్రవేత్త కేపీజే రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బీవీనగర్‌లోని ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రెడ్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మేధోమదన సదస్సు జరిగింది. ప్రముఖులు సుమతిరెడ్డి, మాధవరెడ్డి, బీబీరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. రెడ్ల ఐక్యవేదిక అధ్యక్షులు నిర్మలా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాలకు చెందిన రెడ్లు పాల్గొన్నారు. 30 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

రెడ్ల ఐక్యవేదిక సదస్సులో అతిథులు

మద్యం పాలసీతో ఆదుకోవాలి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: గౌడ కులస్థులను ఆదుకునే దిశలో భాగంగా ముఖ్యమంత్రి మద్యం పాలసీని తీసుకురావడం అభినందనీయమని గౌడ సంఘ నాయకుడు బుర్రా వెంకటేశ్వర్లుగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రామచంద్రయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, నాగేశ్వరరావు, మల్లికార్జు, సుబ్బారావు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

చట్టాలపై అవగాహన

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: దేశంలో నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య(బీఎస్) చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నవాబుపేట ఇన్‌స్పెక్టర్ షేక్ అన్వర్ బాషా అన్నారు. నగరంలోని జాకీర్‌హుస్సేన్ నగర్‌లోని ఓ పాఠశాలలో ఆదివారం స్థానికులకు నూతన చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దిక్సూచీల పంపిణీ

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని ఐఎంఏ హాల్‌లో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు దిక్సూచీలను అందించారు. ఈ సందర్భంగా ఎస్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ అరుణ మాట్లాడుతూ ఈ దిక్సూచీలను వినియోగించుకొని ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఫణికుమార్, కార్యదర్శి సురేఖ, ట్రెజరర్ ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా కల్యాణకుమార్, జుల్ఫీకర్ అలీ, ఎస్ఎస్ఏ ఏపీసీ సీహెచ్ ఉషారాణి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, శ్రీరాములు, మస్తానయ్య, కేవీఎస్ మూర్తి, రాధిక పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

ఎం-1 సినిమాస్- స్క్రీన్1..స్క్రీన్-2.. దేవర, స్క్రీన్3..సత్యం సుందరం, స్పైస్‌సినిమాస్(ఎంజీబీ మాల్)- స్క్రీన్1.. దేవర, స్క్రీన్2..దేవర, సత్యం సుందరం, స్క్రీన్3..స్క్రీన్4..స్క్రీన్5..దేవర, రెయిన్‌సినిమాస్-స్క్రీన్1..స్క్రీన్2.. స్క్రీన్3..దేవర, స్క్రీన్4.. సత్యం సుందరం, సిరిమల్టీఫ్లెక్స్..స్క్రీన్1..స్క్రీన్2.. దేవర, స్క్రీన్3..సత్యం సుందరం.

అక్టోబరు 5, 6, 7తేదీల్లో 'ఫిష్ ఫుడ్ ఫెస్టివల్'

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని వీఆర్సీ మైదానంలో అక్టోబరు 5, 6, 7తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని మత్స్యకార సంక్షేమ సమితి నాయకుడు కె.పోలయ్య తెలిపారు. నగరంలోని రామ్మూర్తినగర్ ప్రాంతంలోని సమితి కార్యాలయంలో కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

నవరాత్రోత్సవాల నిర్వహణపై సమావేశం

ఉత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: మూలాపేటలో ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రోత్సవాలు అక్టోబరు 3 నుంచి 12 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. దేవస్థానంలో ఆదివారం ఆయన ఉత్సవ ఏర్పాట్లపై ఆర్డీవో మాలోలా అధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఒట్టూరు సురేంద్రయాదవ్‌ను ఛైర్మన్‌గా నియమించినట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఆర్డీవో మాలోల, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి, ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన వైకాపా నాయకులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: 31వ డివిజన్ టైలర్స్ కాలనీకి చెందిన వైకాపా ముస్లిం మైనార్టీ జిల్లా కార్యదర్శి నాయబ్ రసూల్, పలువురు నాయకులు తెదేపాలో చేరారు. మాగుంటలేఅవుట్ రూరల్ తెదేపా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కండువాలుకప్పారు. తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి రఫు, నాయకులు పల్నాటి మస్తాన్‌నాయుడు, ఖాదర్‌బాషా, కమల్ పాల్గొన్నారు.

యువత రక్తదానం.. అభినందనీయం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: భగత్‌సింగ్ జయంతి పురస్కరించుకొని ఆదివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ రాజేశ్వరరావు మాట్లాడుతూ యువత 150 యూనిట్ల రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ, అధ్యక్షులు రమణ, ఎస్ఎఫ్ఐ నాయకులు నరేంద్ర, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు కత్తి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న డీవైఎఫ్ఐ కార్యకర్తలు

In The Court of The Hon'ble Ist Additional Senior Civil Judge: Nellore
E.P. 139/2023
O.S. 44/2018

Solleti Venkata Narayana - DHr
S/o Venkateswarlu, Flat No.201, Gokulrise Apartment Road No.2, Alakapuri, Hyderabad
Vs
Muvvala Sudha Venkateswar Rao - JDr
S/o Late Subbarao, D.No. 21-358/1, Vyahyali Street, Big Bazaar, Nellore.

వేలం ప్రకటన

పై నంబరు EPలో డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకై JDr తాలూకు స్థిరాస్తిని తే 29.10.2024న ఉదయం 10.30 ల నుండి సాయంత్రం 5.00 గం.ల లోపు పై గౌరవ కోర్టులో బహిరంగ వేలం జరుపబడును. కనుక ఎవ్వరైనను వేలంలో పాల్గొనవచ్చును.

SCHEDULE OF PROPERTY
(Canara Bank Building)

Nellore Registration District- Nellore, Sub Registration- Regd. sale deed bearing Document **No. 3462/2006,** Nellore town- Brindavan (Kanakapuram) **ward. No.15, Door No.175/2001 (old), next Door No. 15/38, new door No. 15/276,** Assessment **No. 17879/33413, HSC. No. 1031, 44817, 65224, 80934, 10916** in the extent of **36.7 ankanams** or **245.486 sq mtrs** boundaries, **East:** Sold property executed by Chakkirala Rajamma and some extent of the compound wall, **South:** Own Compound wall of this site, **West:** Own Compound wall of this site, **North:** Brindavanam Road, 36.7 ankanams site with 5 floors RCC Building and all easement rights within the above precincts, an extent of 36.7 ankanams or 245.486 mts, wherein an 5 floors of RCC construction.

D.Hr. Value: 5,15,00,000
Market Value: 2,08,07,000
Ameen Value: 2,55,00,000
Advocate for D.Hr
N.Seenaiah
Cell: 99898 50670

(c) eenadu